TS-02-0202828

GLOBE 24/7 న్యూస్

ప్రతి క్షణం.. మీ ముందు

రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం ... !!

జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారు సమాజంలో జరుగుతున్న అసమానతలను, అవినీతి, ఎప్పటికప్పుడు నిజాలను నిర్భయంగా వెలికి తీయాలనే తపన అవినీతిని అంతమొందించాలనే తాపత్రయం ఉన్నవారికి సదవకాశం.

నిత్యాన్వేషణ, సామాజిక, రాజకీయాలపై అవగాహన కలిగివుండి తగిన విద్యార్హతలు ఉన్నవారు.

GLOBE 24/7 న్యూస్

రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలోని జిల్లాలు, నియోజకవర్గాలు మరియు మండల కేంద్రాల్లో పనిచేయాలని ఆసక్తిఉన్నవారు

వెంటనే సంప్రదించండి.

ఫోన్ నెంబర్లు :

76740 77551

రంగారెడ్డి | సంపుటి : 1 | సంచిక : 99 | పేజీలు : 8 | బుధవారం 18 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

# నాకు సహకరిస్తే నేను నీకు సహకరిస్తా

- పదవుల కోసం వైరం పక్కనపెట్టిన రాజకీయ పార్టీలు
- స్థానిక పరిస్థితుల మేరకు వ్యవహరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఒకచోట భాజపా, భారాస
- మరోచోట భారాస, కాంగ్రెస్ ఏకం
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, స్వతంత్రుల మద్దతుతో



## వికసిత్ భారత్ 2047 లక్ష్యం ఇదే!

- ప్రపంచంలోని టాప్-3ఏఐ
- సూపర్ పవర్స్‌లో భారత్- అదే మా టార్గెట్
- "ప్రపంచంలోని 3 అగ్రశ్రేణి ఏఐ సూపర్ పవర్లలో భారతదేశం ఉండాలి
- వికసిత్ భారత్ 2047 దిశగా సాగుతున్న భారత ప్రయాణంలో ఏఐ ఒక విప్లవాత్మక అవకాశాన్ని సూచిస్తుంది
- ఏఐని వ్యూహాత్మకంగా, జాగ్రత్తగా వినియోగించుకోవడం ద్వారా లోతైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించవచ్చు

## మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం

- ఏఐ సమ్మిట్‌లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు
- డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా?
- బెంగళూరు టెక్ సమ్మిట్‌ను చూసి నేర్చుకోండి
- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు



# త్వరలో పర్యటిస్తా

### రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై చర్యలు తీసుకుంటా

### పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి
- జీహెచ్ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలపై పలు సూచనలు చేసిన సీఎం
- ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలి
- అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒక సారి ఫీజు వసూలు చేయాలి
- అనధికార అడ్వటైజింగ్ బోర్డు పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్

హైదరాబాద్‌లోని పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. జీహెచ్ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం సమీక్ష జరిపారు. హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అవసరమైన చోట పీపీపీ విధానంలో స్కైవాక్‌లు నిర్మించాలని తెలిపారు. నెక్లెస్‌రోడ్ రైల్వేస్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని తెలిపారు. - మిగతా3లో

# ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీ



- హైదరాబాద్ హైటెక్స్‌లో బయో ఆసియా సదస్సును ప్రారంభించిన సీఎం రేవంత్
- లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగ నిపుణులను సత్కరించిన సీఎం
- జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును బ్రూస్ లెవిన్‌కు అందించిన రేవంత్‌రెడ్డి
- ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోంది
- "ఫార్మా రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది

హైదరాబాద్

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. 23 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదని, ప్రస్తుతం ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా మారిందని అన్నారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరగుతున్న బయో ఆసియా సదస్సును రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు - మిగతా3లో



# మరో మూడు చోట్ల ఎన్నిక వాయిదా

- వాయిదాపడ్డ స్థానాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు
- 2 చోట్ల కాంగ్రెస్‌ను వరించిన అదృష్టం
- వాయిదా పడిన 11 చోట్ల మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు
- పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనలు

హైదరాబాద్

మొదటి రోజు వాయిదా పడిన 11 మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఈరోజు కూడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానాలను దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నాయి. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనకు దిగాయి. కోరం లేకపోవడంతో మంగళవారం రోజు కూడా 3 చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇల్లందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్ ఛైర్మన్‌గా పెండేల రాజు ప్రమాణ స్వీకారం చేశారు. - మిగతా3లో




## ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికలు!

- వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీ ఎన్నికలకు మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్!
- తమిళనాడు, అసోం, కేరళ, బంగాల్ అసెంబ్లీ గడువు మే నెలలో ముగియనుంది




## ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తాం

- భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయి
- క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయి
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో భేటీలో మోదీ



# తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

- రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంట ముందుగా సెలవు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వులు
- తెలంగాణలో ఉర్దూ పాఠశాలల సమయాల్లో మార్పులు
- అత్యవసర సేవలు మినహా అందరికీ వర్తింపు
- ప్రార్థనల కోసం ఈ వెసులుబాటు కల్పించిన ప్రభుత్వాలు



## భారత్‌లో డ్రోన్ల విప్లవం.. 38 వేలు దాటిన రిజిస్ట్రేషన్లు

- భారత్‌లో 38,500 దాటిన రిజిస్టర్డ్ డ్రోన్ల సంఖ్య
- 39,890కి చేరిన డీజీసీఏ సర్టిఫైడ్ రిమోట్ పైలట్లు
- 'స్వామిత్వ' పథకం కింద 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తి

# కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కర్నాటి మనోహర్, కెసిఆర్ , అనే మూడు అక్షరాల ముద్దుబిడ్డ తెలంగాణ బిడ్డ తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు తెలంగాణను తెగించి కొట్లాడి తెచ్చిన కేసీఆర్, కెసిఆర్ అంటేనే మూడు అక్షరాల తెలంగాణ ముద్దుబిడ్డ మూడు లోకాలలో పేరుగాంచిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు నేడు వీరి యొక్క 71 వ జన్మదిన సందర్భంగా వీరి యొక్క జననము, 17,2,1954, ఆ రోజున చింతమడక అనే గ్రామం సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం, రాజకీయ పార్టీ భారత రాష్ట్ర సమితి, దీని యొక్క స్థాపన, 2001, అని అందరికీ తెలుసు మరియు ఈ యొక్క పార్టీ టిఆర్ఎస్ పార్టీ అనేది మా జాతి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మా పద్మశాలి బిడ్డ మాజీ మంత్రివర్యులు మూడు శాఖల మంత్రివర్యులు ఆప్కారి శాఖ కుటీర పరిశ్రమ టెక్స్టైల్ శాఖ మరియు అప్పటి అసెంబ్లీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్గా పదవులు నిర్వహించిన మా ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి యొక్క జలదృశ్యంలో తేదీ, 21,4,2001, ఆ రోజున జలదృశ్యంలో పురుడు పోసుకున్నదని చాలామందికి తెలియదు ఈరోజు నేను తెలియజేస్తా ఉన్నాను గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు వీరు వీరి యొక్క ఇతర రాజకీయ పార్టీలు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ లో 1980 నుండి 83 వరకు మరియు 1983 నుండి 2001 వరకు తెలుగుదేశం పార్టీలో ఉండినారు, వీరి యొక్క జీవిత భాగస్వామి గౌరవ శోభా గారు వీరి యొక్క బంధువులు హరీష్ రావు గారు మేనల్లుడు సంతానం కేటీఆర్ అనగా కల్వకుంట్ల తారక రామారావు వీరి యొక్క పేరు మా అన్నగారు యొక్క నామకరణం చేసిన కేసీఆర్ గారు అని నేటి సమాజానికి మరొక్కసారి తెలియజేస్తున్నాను వీరి యొక్క కూతురు గౌరవ కల్వకుంట్ల కవిత గారు పూర్వ విద్యార్థి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసిఆర్ అన్నపాడి అక్షరాలతో సుప్రసిద్ధుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాడు 14వ లోక్ సభ ఆంధ్ర ప్రదేశ్ లోని కరీంనగర్ లోక్సభకు ఎన్నికయ్యారు ప్రాతినిధ్యం వహించారు 2004 నుండి 2006 వరకు కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పని చేసినారు 15వ లోక్సభ మహబూబ్నగర్ నుండి విజయం సాధించినారు 2018 డిసెంబర్ 7న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి డిసెంబర్ 13న గురువారం మధ్యాహ్నం ఒంటిగంట 25 నిమిషాలకు రాజభవనంలో కెసిఆర్ గారు తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండవసారి పదవీ బాధ్యతలు చేపట్టారు మూడవ తెలంగాణ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు అధికారం ఉన్న వ్యక్తి అధికారం ప్రారంభం 2023 డిసెంబర్ 9 గవర్నర్ తమిళసై సౌందర్యం భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు ప్రస్తుత పదవిలో అధికారంలో ఉన్న సమయాలు 20 22 అక్టోబర్ ఐదు ఒకటవ ముఖ్యమంత్రి పదవీకాలం 2014 జూన్ 2 నుండి 2023 డిసెంబర్ 7 వరకు గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహయ్య గారు ఉండేది ఒకటవ ఉపముఖ్యమంత్రి మహమ్మద్ అలీ గారు టి రాజా గారు కడియం శ్రీహరి గారు 2018 డిసెంబర్ 12న పదవి కాలం కేంద్ర కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మాత్యులుగా 2004 నవంబర్ 27 నుండి 2006 ఆగస్టు 24 వరకు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి మంత్రివర్గంలో ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పదవీకాలం 2004 మే నుండి 22 ప్రధాని మన్మోహన్ సింగ్ వీరు లోక్సభ సభ్యులుగా పదవీకాలం 2009 నుండి 2014 వరకు మహబూబ్నగర్ ఎంపీగా ఎన్నిక కావడం జరిగింది. అంతకుముందు దేవరకొండ విఠల్రావు గారు 2004 నుండి 2009 వరకు కరీంనగర్ లోక్ సభకు ఎన్నికయ్యారు అంతకుముందు సిహెచ్ విద్యాసాగర్ రావు గారు ఉండినారు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పదవీకాలం 2001 ఏప్రిల్ 22 నుండి 2022 అక్టోబర్ ఐదు 15వ ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడిగా డిప్యూటీ స్పీకర్ పదవి కాలం 1999 నుండి 21 వరకు ఉండినారు అంతకుముందు కొప్పుల హరీశ్వర్ రెడ్డి పరిగి గారు ఉన్నారు వీరి యొక్క తల్లితండ్రులు తండ్రి రాఘవరావు వీరి యొక్క తల్లి వెంకటమ్మ దంపతులకు జన్మించినారు వీరి యొక్క వివాహము 1969 ఏప్రిల్ 23న శోభ రాణి గారితో వివాహం జరిపినారు వీరికి ఒక కల్వకుంట్ల కవిత కేటీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఉన్నారు తెలంగాణ రెండవ అసెంబ్లీలో ఐటీ మరియు పురపాలక శాఖ అర్బన్ డెవలప్మెంట్ శాఖ కు పని చేసినారు కుమార్తె కవిత గారు




నిజామాబాద్ జిల్లా నుండి ఎంపీగా పని చేసినారు ప్రస్తుతం నిజామాబాద్ ఎమ్మెల్సీగా పని చేస్తా ఉన్నారు ఆయన మేనల్లుడు హరీష్ రావు సిద్దిపేట నుండి ఎమ్మెల్యే గా ఉన్నారు తెలంగాణ రెండవ అసెంబ్లీలో క్యాబినెట్ మంత్రిగా ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసినారు కేసీఆర్ తెలుగు ఇంగ్లీష్ హిందీ ఉర్దూ భాషలలో ప్రావీణ్యం కలవాడు 2015, గృహహింస నుండి రక్షించబడిన ప్రత్యూషను కెసిఆర్ గారు దత్తత తీసుకొని ఆమెకు 20 20 లో వివాహం జరిపించినారు 2023 డిసెంబర్ లో ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కాలుజారి పడిపోవడం వలన తుంటి విరిగి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో వారం రోజులు చికిత్స చేసుకొని శాస్త్ర చికిత్స అనంతరం వీరు మళ్లీ వారి యొక్క ఫామ్ హౌస్ కు వెళ్లినారు నేడు వీడి యొక్క జన్మదినం సందర్భంగా మరొకసారి అభినందన శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఏటీఎం అంటేనే, ఎనీ టైం మనోహర్, కే ఎన్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, దిస్ ఇస్ కర్నాటి, దట్ ఇస్ మనోహర్

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం..!

**సేవ చేసే భాగ్యం కల్పించిన**
**వార్డు ప్రజలకు పాదాభివందనం**
**రెండవ వార్డు బిజెపి కౌన్సిలర్ గంభీర్ పూర్ కనకరాజు**



**గ్లోబ్ న్యూస్, దుబ్బాక, ఫిబ్రవరి 17:** దుబ్బాక మున్సిపాలిటీ చెల్లాపూర్ రెండవ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యాని సేవ చేసే భాగ్యం కల్పించిన వార్డు లోని ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని పేరుపేరునా భారతీయ జనతా పార్టీ వార్డ్ కౌన్సిలర్ గంభీర్ పూర్ కనకరాజు ధన్యవాదాలు తెలిపారు.వార్డుల నెలకొన్న సమస్యల్లో భాగంగా బోరు మోటర్ స్టార్టర్ పూర్తిగా కాలిపోవడంతో వాటి స్థానంలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో నూతన బోరు పంపు, స్టార్టర్ ను ఏర్పాటుచేసి సమస్య తీర్చినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తానని నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఓటరు కు శిరస్సు వంచి నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలిపారు 3వ వార్డులో ఏ సమస్య ఉన్న తనకు తెలిపిన వెంటనే పరిష్కరించి పనిచేస్తానని పేర్కొన్నారు.

# బీసీ మేధావుల సదస్సులో పాల్గొన్న కర్నాటి మనోహర్

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** బీసీ మేధావుల సదస్సులో గౌరవ బీసీ బిడ్డలు హైకోర్టు మాజీ జస్టిస్ ఈశ్వరయ్య గారు వీటితోపాటు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు వీరితోపాటు విషారాధన మహారాజు గారు వీరి ముగ్గురి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ మేధావుల సదస్సులో పాల్గొనడం జరిగింది ముఖ్యంగా కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి 42 రిజర్వేషన్లను పార్లమెంటులో ఆమోదించి రాష్ట్రపతి భవన్ లో ఆమోదం తెలిపి మరియు 9వ షెడ్యూల్లో కలపాలని కోరుకుంటూ ఈ యొక్క సభలో బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి ప్రతి రాజకీయ నాయకుడు ప్రతి బీసీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వీరందరూ కూడా ముక్తకంఠంతో కోరుకునేది ఒక్కటే మా బీసీల వాటా మాకు కావాలి. మేమెంతో మాకంత మనమేంతో మనకంత హిస్సా ఇజ్జత్ హుకుమత్ ఈ మూడు నినాదాలతో హైదరాబాద్ గల్లీ నుండి ఢిల్లీ వరకు వీరి ముగ్గురి ఆధ్వర్యంలో ఈశ్వరయ్య గారు చిరంజీవి గారు విశారదన్ మహరాజ్ గారి ఆధ్వర్యంలో మీరంతా మేమంతా మనమంతా ఈ జగమంతా ఈ జనమంతా మన బీసీలమంతా ఏకమై ఏరులై సెల ఏరులై ఉప్పొంగే నదిలా కొనసాగాలని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్ బీసీ ఉద్యమ నాయకుడు



ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఏటీఎం, అంటేనే ఎనీ టైం మనోహర్, కె ఎం ఆర్, అంటేనే కర్నాటి మనోహర్, థిస్ ఇస్ కర్నాటి, దటీజ్ మనోహర్, నాతో పాటు ఎల్బీనగర్ పద్మశాలి సంఘానికి సేవలు అందిస్తున్న నా తమ్ముడు జల్లా నరేందర్, మరియు ఎర్ర మాద వెంకన్న నేత వీరందరూ పాల్గొన్న మీ సమావేశంలో పాల్గొన్న మీ కర్నాటి

# బీసీల రాజకీయ చైతన్యానికి ప్రతీకగా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు..

**గ్లోబ్ న్యూస్ 24/7ప్రతినిధి.** 61 % చైర్మన్, కౌన్సిలర్లుగా బీసీలు గెలవడం మారుతున్న రాజకీయ వాతావరణానికి నిదర్శనం.కులగణన అధికారిక గణాంకాలతో బీసీల్లో పెలుబికిన రాజకీయ చైతన్యం. నిరంతర బీసీ ఉద్యమాలతో అంటుకున్న సామాజిక తెలంగాణ నినాదం.ఈ చైతన్యానికి చట్టసభల్లో కొనసాగించటమే ఇక మిగిలింది. అవకాశాలు వస్తే రాజకీయాల్లో సైతం అద్భుతంగా రాణించగలమని నిరూపించిన బీసీలు. ఇక మారాల్సింది బీసీల పట్ల రాజకీయ పార్టీల వైఖరే దాసు సురేశ్, వ్యవస్థాపక అధ్యక్షులు మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీసీలు 61 శాతం ఫలితాలను సాధించి విజయ దుందుభి మోగించటం తెలంగాణ రాజకీయాల్లో చారిత్రక ఘట్టంగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ అభివర్ణించారు .ఈ విజయాన్ని దశాబ్దాల కాలంగా బీసీల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న సామాజిక ఉద్యమకారులకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీ ఉద్యమాన్ని విస్తరింపజేసిన బీసీ రాజ్యాధికార సమితి నాయకులకు అంకితం ఇస్తున్నామన్నారు.ఈ ఫలితాలను బట్టి చూస్తే తెలంగాణ రాజకీయాల్లో కుల సమీకరణ పతాక స్థాయికి చేరినట్టు విషదమవుతుందన్నారు . తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన ద్వారా వెలువడిన అధికారిక గణాంకాలు బీసీలను రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రభావితం చేశాయని దాసు సురేశ్ పేర్కొన్నారు. బీసీల్లో రాజకీయ చైతన్యం, నిరంతర బీసీ ఉద్యమాల మూలాన రాష్ట్రంలో సామాజిక తెలంగాణ నినాదం అంటుకుందన్నారు.. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆత్మగౌరవాన్ని అన్వయించుకొని డబ్బు,




మద్యం లాంటి ప్రలోభాలకు లొంగబోమన్న సంకేతాలను స్పష్టం చేశారన్నారు. ప్రజల్లో పుట్టుకొచ్చిన ఈ చైతన్యం తదుపరి చట్టసభల్లో కొనసాగించటమే ఇక మిగిలిందని వ్యాఖ్యానించారు. అవకాశమిస్తే రాజకీయాల్లో సైతం అద్భుతంగా రాణించగలమని ఈ ఎన్నికల్లో బీసీలు నిరూపించారన్నారు. మారుతున్న ప్రజల చైతన్యాన్ని బట్టి ఇకనైనా అట్టడుగు,బిసి వర్గాల పట్ల రాజకీయ పార్టీలు తమ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. రాబోయే గ్రేటర్ ఎంపీటీసీ,జడ్పిటిసి లలో సైతం ఇవే ఫలితాలు పునరావృత్తం అవుతాయని తేల్చి చెప్పారు.

## వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.

**మంగళవారం మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రజలతో ముఖాముఖి**
**14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్.**



**గ్లోబ్ న్యూస్, దుబ్బాక, ఫిబ్రవరి 17:** వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్ అన్నారు.దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కౌన్సిలర్ తునికి సురేష్ ముందడుగు వేశారు. మున్సిపల్ కౌన్సిల్లో ప్రమాణ స్వీకారం చేసిన తెల్లారి నుంచే ఆయన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మంగళవారం ఉదయం వార్డులో పర్యటించి కాలనీల్లో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదని పలువురు వాసులు ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే మున్సిపల్ సిబ్బందిని పిలిపించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆదేశించారు.అలాగే తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.వార్డులో నెలకొన్న సమస్యలు, ప్రజల ఇబ్బందులు పరిష్కరించడమే తన ప్రధాన ధ్యేయమని కౌన్సిలర్ తునికి సురేష్ తెలిపారు.ప్రతి మంగళవారం మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం చేపడతానని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యే ఉండి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## పాత జ్ఞాపకాలు స్వర్గీయ జిల్లా సుగుణక్క గారికి నివాళులు అర్పిస్తూన్న కర్నాటి



**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** కీర్తిశేషులు మా పెద్ద అక్క మా వంశానికి పెద్ద అక్కగా పిలువబడు స్వర్గీయ జిల్లా సుగుణక్క గారికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ తమ్ముడు కర్నాటి మనోహర్, మరియు వీరితోపాటు, మా పెద్ద కోడలు, విద్యావతి, రెండవ కోడలు, హేమలత, మూడవ కోడలు, స్వర్ణలత, నాలుగవ కోడలు స్వర్గీయ అరుణ శ్రీ, వీరందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ పాత జ్ఞాపకాలను పాత రోజులను ఎప్పటికి కూడా మరువనటువంటి మరువ జాలనటువంటి మానవత్వం ఉన్న మనిషి కర్నాటి మనోహర్ అని తెలియజేస్తున్నాను నా పద్మశాలి జాతికి నా నేత జాతికి నా చేనేత జాతికి చేయూతనిస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి నడిపించే ముద్దుబిడ్డ నే కర్నాటి మనోహర్ స్వర్గీయ నా అక్క గారికి స్వర్గీయ నా కోడలు గారికి మరియు మిగతా అందరికీ కర్నాటి కుటుంబం తరపున కర్నాటి వంశం తరపున మీ అందరికీ మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మా అక్క గారి యాదిలో మా సుగుణక్క గారి యాదిలో అక్కగారికి తమ్ముడిగా మీ అందరికీ మామగా ఎప్పుడు మిమ్మల్ని ప్రేమించే మీ మామ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం , కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఏటీఎం, అంటేనే, ఎనీ టైం మనోహర్, కే ఎం ఆర్, అంటేనే కర్నాటి మనోహర్, థిస్ ఇస్ కర్నాటి, దటీజ్ మనోహర్

## సభవత్ సీతారామ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి




**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు పెళ్లిరోజు జరుపుకుంటున్న సభావాట్ సీతారాం వీరి ధర్మపత్ని స్వరూప గార్లకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ మామ కర్నాటి మనోహర్ నన్ను మామ అని పిలువబడు సభావత్ సీతారాం మరియు నన్ను పెద్దనాన్న అని పిలువబడు స్వరూప గార్లకు మరొక్కసారి పెళ్లిరోజు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ మీరు మరిన్ని పెళ్లి రోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్య బిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ అలాగే మీ ఇద్దరు కూతుళ్లు డాక్టర్లుగా ఇంజనీర్ గా నీ కొడుకు మంచి ఉత్తమ రాజకీయ నాయకుడిగా ఎదగాలని కోరుకుంటూ మీ కొడుకు కూడా నీ యొక్క అడుగుజాడల్లో నడవాలని అలాగే మీలాంటి రాజకీయ నాయకుడిగా ఎదిగి మీయొక్క ఉప్పు గడ్డ తండాకు ఒక సర్పంచిగా మరియు ఒక ఎంపీటీసీగా మరియు మీ మామగారు నేనావత్ ఈశ్వర్ గారి అడుగుజాడల్లో నీ కొడుకు నడుచుకుంటూ ఒక జడ్పిటిసిగా మహేశ్వరం ఎస్టీ రిజర్వేషన్లలో ఎంపీపీగా కావాలని కోరుకుంటూ మీ మామ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఏటీఎం, అంటేనే ఎనీ టైం మనోహర్, కేఎంఆర్, అంటేనే కర్నాటి మనోహర్, దిస్ ఇస్ కర్నాటి దట్ ఇస్ మనోహర్,

## ముషీరాబాద్ డిపో లో ట్రాఫిక్ సూపర్ వైజర్ స్వరూప కి ఘనంగా జన్మదిన వేడుకలు



**గ్లోబ్ న్యూస్ 24/7..ఫిబ్రవరి 17** ..ముషీరాబాద్ డిపో చేంజ్ ఓవర్ సి బి ఎస్ లోని ట్రాఫిక్ సూపర్ వైజర్ స్వరూప కి మంగళవారం డ్రైవర్, కండక్టర్ ఉద్యోగులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు... కార్మికుల కి ఎల్లపుడు నేనున్న అని కార్మికులకి మనోధైర్యం కల్పించడంతో కార్మికుల మనసు లో సుస్థిర స్థానం సంపాదించడం తో కార్మికులు స్వచ్ఛందంగా ఘనంగా వేడుకలు జరిపారు...కేక్, మరియు శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి వేడుకలలో మొహమ్మద్ మోషిన్, మహేష్, జగన్నాధం, మోహన్ రావు, మైసయ్య, ఎల్ ఏల్ నారాయణ, ప్రవీణ్, సంతోష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ 2047 లక్ష్యం ఇదే!



: ప్రపంచంలోని టాప్-3 ఏఐ సూపర్ పవర్స్?లో భారత్? ఒకటిగా ఉండాలని,వికసిత్ భారత్ 2047 లక్ష్యం? ఇదేనని ప్రధాని మోదీ అన్నారు. ఓ ప్రముఖ వార్తా సంస్థ ఎఎన్?ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక కీలక ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఏఐ, నాగరికత పరంగా ఒక కీలక మలుపులో నిలిచి ఉంది. ఇది మానవ సామర్థ్యాన్ని ఊహించని విధంగా విస్తరించగలదు. కానీ సరైన మార్గనిర్దేశం లేకపోతే ప్రస్తుతం ఉన్న సామాజిక పునాదులను దెబ్బతీయగలదు. అందుకే మేము ఈ సమ్మిట్‌ను కేవలం ఆవిష్కరణల చుట్టూ కాకుండా, అర్థవంతమైన, సమానమైన ఫలితాలను అందించే 'ప్రభావం' చుట్టూ ఉద్దేశపూర్వకంగా రూపొందించాం. దీని మార్గదర్శక స్ఫూర్తి, "సర్వజన్ హితాయ్, సర్వజన్ సుఖాయ్", దేశ నాగరికత తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. సాంకేతికత అంతిమ లక్ష్యం 'అందరి సంక్షేమం, అందరి ఆనందం' అయి ఉండాలి. సాంకేతికత మానవాళికి సేవ చేయడానికి ఉనికిలో ఉంది, వారిని భర్తీ చేయడానికి కాదు. ఈ సమ్మిట్ ప్రజలు, ప్లానెట్, పురోగతి అనే అంశాల చుట్టూ రూపొందించారు. ఏఐ వ్యవస్థలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాల నుంచి ఉత్పత్తి అయిన జ్ఞానం, డేటాపై ఆధారపడతాయి. కాబట్టి, ఏఐ ప్రయోజనాలు అందరికీ అందాలి. ముందుగా స్వీకరించిన వారి వద్దే నిలిచిపోకూడదు. గ్లోబల్ సౌత్‌లో జరుగుతున్న మొట్టమొదటి గ్లోబల్ ఏఐ సమ్మిట్‌గా, అణగారిన వర్గాల గొంతుకలను, అభివృద్ధి ప్రాధాన్యతలను వినిపించే వేదికను భారత్ సృష్టిస్తోంది. ఏఐ గవర్నెన్స్, సమ్మిళిత డేటాసెట్లు, వాతావరణ అనువర్తనాలు, వ్యవసాయ ఉత్పాదకత, ప్రజారోగ్యం, బహుభాషా ప్రాప్యత వంటివి మాకు అప్రధానమైన అంశాలు కావు. అవి మాకు కేంద్ర బిందువులు. మా విజన్ స్పష్టంగా ఉంది. ఏఐ ప్రపంచ అభివృద్ధిని వేగవంతం చేయాలి, అదే సమయంలో అది పూర్తిగా మానవ-కేంద్రీకృతంగా ఉండాలి.

వికసిత్ భారత్ 2047 దిశగా సాగుతున్న భారత ప్రయాణంలో ఏఐ ఒక విప్లవాత్మక అవకాశాన్ని సూచిస్తుంది. ఏఐని వ్యూహాత్మకంగా, జాగ్రత్తగా వినియోగించుకోవడం ద్వారా లోతైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించవచ్చు. అదే సమయంలో పూర్తిగా కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టించవచ్చు, సమ్మిళిత వృద్ధిని సాధించవచ్చు. పట్టణ-గ్రామీణ అంతరాన్ని తగ్గించవచ్చు. అవకాశాలను విస్తృతం చేయవచ్చు. ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఇప్పటికే ప్రభావాన్ని చూపుతోంది. ప్రాథమిక, జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో క్షయ, డయాబెటిక్ రెటినోపతి, మూర్ఛ సహా అనేక ఇతర వ్యాధులను ముందుగా గుర్తించడంలో ఏఐ ఆధారిత పరిష్కారాలు పనిచేస్తున్నాయి. విద్యా రంగంలో, భారతీయ భాషల్లో ఏఐ ఆధారిత పర్సనలైజ్డ్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంలు, గ్రామీణ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వారికి తగిన విద్యా సహకారాన్ని అందిస్తున్నాయి. వేలాది గ్రామాల్లోని 36 లక్షల మంది మహిళా పాడి రైతులను చేరుకోవడానికి అమూల్ ఏఐని ఉపయోగిస్తోంది. పశువుల ఆరోగ్యం, ఉత్పాదకతపై గుజరాతీలో నిజ-సమయ మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, క్షేత్రస్థాయి మహిళా ఉత్పత్తిదారులకు సాధికారత కల్పిస్తోంది. వ్యవసాయంలో, పంటల సలహాలు, నేల విశ్లేషణ, వాతావరణ సమాచారంలో ఏఐని ఏకీకృతం చేయడానికి 'భారత్ విస్తార్' చొరవ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రైతులు మెరుగైన, స్థానిక పరిస్థితులకు తగిన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. వారసత్వ పరిరక్షణలో కూడా పురాతన రాతప్రతులను డిజిటలైజ్ చేయడానికి, అర్థం చేసుకోవడానికి ఏఐ సహాయపడుతోంది. తద్వారా భారతదేశ నాగరికత జ్ఞాన వ్యవస్థలను వెలికితీస్తోంది. ఏఐ అగాధాలను పెంచుతుందని ప్రపంచం ఆందోళన చెందుతున్న వేళ, ఆ అగాధాలను తొలగించడానికి భారత్ దీనిని ఉపయోగిస్తోంది. ప్రతి గ్రామానికి, ప్రతి జిల్లాకు, ప్రతి పౌరుడికి ఆరోగ్యం, విద్య, ఆర్థిక అవకాశాలను అందించడానికి మేము దీనిని సమర్థ సాధనంగా మారుస్తున్నాం.

ఏఐలోని పక్షపాతం, పరిమితులకు సంబంధించిన ఆందోళనలు ఇప్పటికీ లోతుగా ఉన్నాయి. ఏఐ వాడకం పెరిగేకొద్దీ ప్రమాదాలు కూడా పెరుగుతాయి. ఏఐ వ్యవస్థలు లింగం, భాష, సామాజిక-ఆర్థిక నేపథ్యానికి సంబంధించిన పక్షపాతాలను అనుకోకుండానే కొనసాగించవచ్చు. 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వివిధ భాగస్వాములను ఒకచోట చేర్చుతోంది. ఏఐ పక్షపాతాలు, పరిమితులు వంటి విషయాలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తోంది. దీనికి ప్రపంచ సహకారం అవసరం. భారతదేశం విషయానికి వస్తే, మేము ప్రత్యేకమైన సవాళ్లను, అవకాశాలను ఎదుర్కొంటు న్నాము. మన వైవిధ్యం - భాషా, సాంస్కృతిక, ప్రాంతీయ పరంగా, పాశ్చాత్య సందర్భాల్లో స్పష్టంగా కనిపించని విధంగా ఇక్కడ ఏఐ పక్షపాతం బయటపడవచ్చు. ప్రధానంగా ఇంగ్లీష్ డేటా లేదా పట్టణ సందర్భాలపై శిక్షణ పొందిన ఏఐ వ్యవస్థ, గ్రామీణ వినియోగదారులు లేదా ప్రాంతీయ భాషలు మాట్లాడే వారికి సరిగ్గా పనిచేయకపోవచ్చు. సానుకూల పరిణామం ఏమిటంటే, భారత్ దీనిని మరింత క్రమబద్ధంగా పరిష్కరించడం ప్రారంభించింది.దేశ బహుళత్వాన్ని సూచించే విభిన్న డేటాసెట్‌లను సృష్టించడం, ప్రాంతీయ భాషల్లో ఏఐ అభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెట్టడం, భారతీయ విద్యా సంస్థలు, టెక్ కంపెనీలలో నిష్పక్షపాతం, బయాస్‌పై పరిశోధనలు పెరగడం మనం చూస్తున్నాము.

భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయాణం గ్లోబల్ సౌత్‌కు కీలకమైన,ఆచరణాత్మక పాఠాలను అందిస్తుంది. డీపీఐ, ఏఐ కలయిక సమ్మిళిత అభివృద్ధిలో తదుపరి దశ. ఆధార్, యూపీఐ, ఇతర డిజిటల్ ప్రజా వస్తువులతో మా విజయం యాదృచ్ఛికం కాదు. ఇది పునరావృతం చేయగల కొన్ని సూత్రాల నుంచి వచ్చింది. మొదట మేము డిజిటల్ మౌలిక సదుపాయాలను 'ప్రజాక్షేమం ఆధారంగా నిర్మించాము, ప్రైవేట్ ప్లాట్‌ఫాంగా కాదు. ఒకదానితో ఒకటి పనిచేయగల ఆర్కిటెక్చర్, ఒక సాధారణ బేస్ లేయర్‌పై ఆవిష్కరణలు వర్ధిల్లడానికి అనుమతించింది. రెండోది మేము మొదటి రోజు నుంచే భారీ స్థాయిలో అందరినీ కలుపుకుపోయేలా దీనిని రూపొందించాము. మన వ్యవస్థలు 140 కోట్ల మంది ప్రజలకు, వారి సామాజిక-ఆర్థిక స్థితి, అక్షరాస్యత స్థాయి, ప్రాంతం లేదా భాషతో సంబంధం లేకుండా పని చేస్తాయి. ఈ పునాదిపై ఏఐని జోడించినప్పుడు, పరిపాలన మరింత వేగంగా, సమర్థంగా మారుతుంది. ఏఐ సంక్షేమ పథకాల లక్ష్యాలను మెరుగుపరచగలదు. మోసాలను గుర్తించడాన్ని బలపరచగలదు. మౌలిక సదుపాయాల నిర్వహణను ముందుగానే పసిగట్టగలదు. పట్టణ ప్రణాళికకు మద్దతు ఇస్తుంది. ప్రభుత్వ వ్యవస్థలలో పారదర్శకతను పెంచుతుంది. అదే సమయంలో పటిష్ఠమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, బలమైన డేటా గోప్యతా రక్షణలు, ఆలోచనాత్మకమైన నియంత్రణ చట్రాలు, సమాజంలో ఏఐ అక్షరాస్యత ప్రాముఖ్యాన్ని మేము అర్థం చేసుకున్నాము. మానవ-కేంద్రీకృత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించిన అనుభవంతో, ఏఐ ప్రయోజనాలు చివరి మైలు వరకు - గ్రామాల్లోని రైతులకు, చిన్న పట్టణాల్లోని విద్యార్థులకు, ఎంఎస్‌ఎంఈలకు, మహిళా పారిశ్రామికవేత్తలకు, అసంఘటిత కార్మికులకు, గ్రామీణ, పట్టణ భారతంలోని యువతకు చేరేలా చూడటంలో భారత్ అత్యుత్తమ స్థానంలో ఉంది. ఇది కేవలం పట్టణ ఎలైట్ వర్గానికి మాత్రమే పరిమితం కాకూడదు. సాంకేతికత భౌగోళికం, లింగం లేదా ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడికి సేవ చేయాలి. మా లక్ష్యం కేవలం ఏఐని స్వీకరించడం కాదు. పౌరులకు నిజంగా సాధికారత కల్పించే, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారే భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేసే ఏఐ కావాలి. అలాగే గ్లోబల్ సౌత్‌కు స్కేల్ చేయగల నమూనాను అందించాలి.

ఏఐ వినియోగదారుడిగానే కాకుండా, సృష్టికర్తగా కూడా ఏఐ పవర్‌హౌస్‌గా మారడానికి భారతదేశానికి కావలసిన ప్రతిభ, వ్యవస్థాపక శక్తి ఉంది. మన స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, టెక్ ఎకోసిస్టమ్ తయారీ రంగాన్ని మెరుగుపరిచే, పాలనను మెరుగుపరిచే, కొత్త ఉద్యోగాలను సృష్టించే ఏఐ పరిష్కారాలను రూపొందించగలవు. మన యువత భారతీయ వాస్తవాలకు అనుగుణంగా, రైతులు, ఎంఎస్‌ఎంఈలు, మహిళా పారిశ్రామికవేత్తలు, క్షేత్రస్థాయి ఆవిష్కర్తల కోసం రూపొందించిన ఏఐ పరిష్కారాలను నిర్మించగలరని నాకు నమ్మకం ఉంది. ఏఐని ఆవిష్కరణ, సమ్మిళితత్వానికి గుణకంగా మార్చడానికి మన ప్రతిభావంతులైన యువత చేస్తున్న ప్రతి ప్రయత్నాన్ని బలోపేతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. కేంద్ర బడ్జెట్ 2026-27 ఈ విజన్‌ను బలపరుస్తుంది. ఇది డేటా సెంటర్లు, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు మద్దతును విస్తరిస్తుంది, దేశీయ కంప్యూట్ సామర్థ్యాన్ని బలపరుస్తుంది. ఇండియా ఏఐ ఫ్రేమ్‌వర్క్ కింద, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు హై-పర్ఫార్మెన్స్ ఏఐ కంప్యూట్ వనరులను అందుబాటులోకి తెస్తున్నాము. సెమీకండక్టర్ తయారీ, ఎలక్ట్రానిక్స్ పిఎల్ఐ, ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, డిజిటల్ స్కిల్లింగ్‌పై నిరంతర ఒత్తిడి హార్డ్‌వేర్, మానవ వనరుల పునాదులను బలపరుస్తుంది.

# ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తాం



భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ తిరుగుబాట్లు కొనసాగుతున్న నేపథ్యంలో రక్షణ, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారం గణనీయంగా పెంచుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్‌బస్ ఎ-125 హెలికాప్టర్ల తయారీ యూనిట్‌ను ఇరువురు వర్చువల్‌గా ప్రారంభించారు. 3 రోజుల భారత పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ముంబయి లోక్‌భవన్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్న ఇరుదేశాధినేతలు ద్వైపాక్షిక భేటీలో తీసుకున్న నిర్ణయాలను ప్రకటించారు.

అరుదైన ఖనిజాలు, బయోటెక్నాలజీ, అడ్వాన్స్ మెటీరియల్ వంటి రంగాల్లో సహకారం బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఆరోగ్యానికి సంబంధించి ఏఐ ఆధారిత ఇండో-ఫ్రెంచ్ సెంటర్, ఇండో-ఫ్రెంచ్ సెంటర్ ఫర్ డిజిటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ సెంటర్ ఆఫ్ అలయన్స్ ఫర్ స్కిల్లింగ్ ఇన్ ఏరోనాటిక్స్ సంస్థలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇవి కేవలం సంస్థలు కాదని భవిష్యత్ నిర్మాణ వేదికలను ప్రధాని మోదీ ప్రకటించారు. "భారత్‌కు పురాతన వ్యూహాత్మక భాగస్వామిగా ఫ్రాన్స్ కొనసాగుతోంది. రఫేల్ జెట్‌ల నుంచి సబ్‌మెరైన్ వరకు రక్షణ రంగంలో సహకారం అందించుకుంటున్నాయి. ఎవరెస్టంత ఎత్తు వెళ్లగలిగే హెలికాప్టర్లను ఫ్రాన్స్ సహకారంతో భారత్‌లోనే తయారు చేయనున్నాం. యావత్ ప్రపంచానికి ఇక్కడ నుంచే ఎగుమతి అవుతాయి. భారత్, ఐరోపా సంబంధాల్లో ఈ ఏడాది ఎంతో కీలకం. కొన్ని రోజుల క్రితమే ఐరోపా కూటమితో చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. ప్రపంచం ఇప్పుడు అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి బలానిస్తుంది. ఫ్యాన్స్ నైపుణ్యంతో భారత సామర్థ్యాన్ని జోడిస్తున్నాం. మేం నమ్మకమైన సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాం. అంతర్జాతీయ సౌరకూటమి, భారత్-మధ్యప్రాచ్యం-ఐరోపా ఆర్థిక కారిడార్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల ద్వారా మానవ అభివృద్ధిని ఖాయం చేయనున్నాం. బహుపాక్షికత, సంప్రదింపులు, దౌత్యం ద్వారా స్థిరత్వం, శ్రేయస్సు కోసం ప్రయత్నాలను బలంగా కొనసాగిస్తాం." భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్యే కాకుండా, ప్రజల మధ్య కూడా సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలే కాదు ఆవిష్కరణల్లోనూ ఫ్రాన్స్, భారత్ సహకరించుకుంటాయన్నారు. ఫ్రాన్స్ దశాబ్దాల తరబడి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని గుర్తు చేశారు. ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తామని, భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయన్నారు. క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయని వెల్లడించారు.

**ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సహకరిస్తాం : మెక్రాన్**

మరోవైపు భారత్ తమకు ఎంతో విశ్వసనీయ భాగస్వామి అన్నారు ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్. ఇరు దేశాలు చట్టబద్ధ పాలనను బలంగా నమ్ముతాయని, కొన్నేళ్లుగా దీన్ని రెండు దేశాలు నిరూపించాయని చెప్పారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సహకరిస్తామని చెప్పారు. "రఫేల్, జలాంతర్గాములు అయినా, ఐదో తరం యుద్ధ విమానాల ఇంజిన్లు అయినా మేము భారత్?తో కలిసి పనిచేస్తున్న అనేక రంగాలు ఉన్నాయి. మేము టెక్నాలజీ బదిలీని నమ్ముతాము. మీరు కోరుకున్న విధంగానే మేము అదే చేయడానికి ప్రయత్నించాము. మేమిద్దరం వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నమ్ముతాము. మీరు రక్షణ రంగాన్ని ప్రస్తావించారు. నేను కూడా దాని గురించి మాట్లాడాను. కానీ అంతరిక్ష రంగంలో కూడా మా ఆలోచనలను పంచుకునే అనేక ఇతర రంగాలు ఉన్నాయి. ఈ రంగాల్లో మా సంబంధం చాలా సంవత్సరాలుగా అద్భుతంగా ఉంది. అవి గణనీయంగా బలంగా పెరిగాయి. అందుకే జూలైలో ఫ్రాన్స్‌లో నిర్వహించే శిఖరాగ్ర సమావేశానికి భారత్?ను ఆహ్వానించాము." అని మెక్రాన్ అన్నారు.

**తాజ్ హోటల్ వద్ద 26/11 ముంబయి పేలుళ్ల మృతులకు నివాళులు**

అంతకుముందు తాజ్ హోటల్ వద్ద 26/11 ముంబయి పేలుళ్ల మృతులకు మెక్రాన్, ఆయన సతీమణి బ్రిగిట్టి నివాళులు అర్పించారు. అయితే, రఫేల్ ఫైటర్ జెట్ ఒప్పందం, కృత్రిమ మేథలో సహకారం ప్రధాన ఎజెండాలుగా ఫ్రాన్స్? అధ్యక్షుడి పర్యటన సాగుతోంది. దిల్లీలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమిట్‌కు 19న మెక్రాన్ హాజరవుతారు. ఈ క్రమంలోనే భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు మెక్రాన్ పర్యటన సమయంలోనే ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టు విలువ రూ.3.25 లక్షల కోట్లు కాగా, ఇది ఖరారైతే దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలవనుంది.

# భారత్‌లో డ్రోన్ల విప్లవం.. 38 వేలు దాటిన రిజిస్ట్రేషన్లు



భారతదేశంలో డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా రిజిస్టర్ అయిన డ్రోన్ల సంఖ్య 38,500 మార్కును దాటింది. అదే సమయంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ధృవీకరణ పొందిన రిమోట్ పైలట్ల సంఖ్య 39,890కి చేరినట్లు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో డ్రోన్ల వినియోగం పెరగడానికి తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షణా సంస్థలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థ అభివృద్ధి చెందడమే కారణమని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డ్రోన్ల ఆపరేటింగ్, నిర్వహణ కోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు 240కి పైగా శిక్షణా సంస్థలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో ఈ రంగం కేవలం పైలట్ ప్రాజెక్టుల నుంచి ప్రధాన స్రవంతిలోకి మారింది. వ్యవసాయం, భూమి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తుల అంచనా, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో ఇప్పుడు డ్రోన్లు అంతర్భాగంగా మారాయి. ముఖ్యంగా, 'స్వామిత్వ' పథకం కింద దేశంలోని 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేశారు. దీని ద్వారా 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను సిద్ధం చేశారు. మహిళా సాధికారతకు కూడా డ్రోన్ టెక్నాలజీ ఊతమిస్తోంది. 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం కింద 500కు పైగా డ్రోన్లతో సహా, మొత్తం 1,094 డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) పంపిణీ చేశారు. భవిష్యత్తులో దేశీయ తయారీ, పైలట్లకు నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ మద్దతుతో మానవ రహిత వైమానిక వ్యవస్థల రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించడానికి సిద్ధంగా ఉందని అధికారిక ప్రకటన వివరించింది.

## తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటు కల్పించింది. విధులకు గంట ముందుగా హాజరయ్యేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇదే తరహా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మంగళవారం ఒక మెమో జారీ చేశారు. దీని ప్రకారం, ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకు ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, బోర్డులు/కార్పొరేషన్ల ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకు కార్యాలయాల నుంచి వెళ్ళిపోవచ్చు. అత్యవసర సేవలు అవసరమైనప్పుడు మినహా ఈ వెసులుబాటు వర్తిస్తుంది. మరోవైపు, తెలంగాణలో ఉర్దూ మీడియం పాఠశాలల సమయాల్లో కూడా మార్పులు చేశారు. ఉర్దూ మీడియం పాఠశాలలు, డైట్ కాలేజీలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పనిచేస్తాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఇప్పటికే ఈ వెసులుబాటు కల్పించింది. ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు ముస్లిం ఉద్యోగులు గంట ముందుగా వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ విభాగాలు, గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ఇది వర్తిస్తుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్ గతంలోనే తెలిపారు. రంజాన్ మాసంలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పష్టం చేశాయి.

## ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికలు!




తమిళనాడు, బంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్‌లో వివిధ తేదీల్లో జరగనున్నట్లు తెలిసింది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్ ఇవ్వనుందని అధికారిక వర్గాలు తెలిపాయి. అయితే, తమిళనాడు, అసోం, కేరళ, బంగాల్ అసెంబ్లీ గడువు మే నెలలో ముగియనుంది. అదేవిధంగా, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు కూడా జూన్ 15 నాటికి ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈసీ అధికారులు ఇప్పటికే ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో పర్యటిస్తూ ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, 2021లో బంగాల్‌లో ఎనిమిది విడతల్లో పోలింగ్ నిర్వహించారు. అసోంలో రెండు, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఈసీ ఎన్నికలు నిర్వహించింది. మరోవైపు, ఆయా రాష్ట్రాల్లో ఈసీ నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. పుదుచ్చేరిలో ఓటర్ల తుది జాబితాను ఇప్పటికే ప్రచురించారు.

## మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం



దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఏర్పడిన గందరగోళం, నిర్వహణ వైఫల్యాలు మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీని వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు. "భారతదేశ డిజిటల్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్? (ఏఐ) సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సమ్మిట్?ను ఒక గొప్ప వేదికగా ఉపయోగించుకోవాల్సి ఉంది. కానీ మోదీ సర్కార్ పీఆర్ ఆకలి వల్ల తీవ్ర గందరగోళానికి, అస్తవ్యస్త నిర్వహణకు వేదికగా మారింది."

'భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఐదు రోజులపాటు జరగాల్సి ఉంది. అయితే మొదటి రోజైన సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ కేవలం ఫోటోలు ఇవ్వడం కోసం అకస్మాత్తుగా అక్కడకు రావడంతో, వ్యవస్థాపకులు, ప్రదర్శకులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మోదీ రాకతో ఏర్పడిన ఈ గందరగోళం వల్ల డిజీ యాత్ర దారుణంగా విఫలమైంది. ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులు దొంగతనానికి గురయ్యాయి. ఎగ్జిబిటర్స్?కు కనీసం ఆహారం, నీరు అందించలేదు. చివరకు ల్యాప్?టాప్?లు, వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాలను, బ్యాగ్?లను కూడా నిషేధించారు. డిజిటల్, యూపీఐ చెలింపులకు బదులుగా కేవలం నగదు రూపంలో మాత్రమే పేమెంట్స్ స్వీకరించారు. స్టార్టప్ ఫౌండర్ల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి కూడా, వారికి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు. మోదీ సర్కార్? అసమర్థత కారణంగా మన దేశ అంతర్జాతీయ స్థాయిలో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం"అని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఇలాంటి భారీ స్థాయి డిజిటల్, టెక్ సమ్మిట్‌లను ఎలా నిర్వహించాలో ఏటా నిర్వహించే బెంగళూరు టెక్ సమ్మిట్ (బీటీఎస్)ను చూసి మోదీ సర్కార్ నేర్చుకోవాలని ఆయన సూచించారు.

**సమ్మిట్ మోదీ ఫోటో షూట్‌లా మారిపోయింది!**

కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. "ఏఐ సమ్మిట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఫోటో షూట్?లా మారిపోయింది. ఇందుకోసం ప్రధాన హాల్?ను ఖాళీ చేయించారు. భద్రతా సిబ్బంది సమ్మిట్?కు వచ్చిన వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఫౌండర్లు తమ వస్తువులు పోయాయని ఫిర్యాదు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు కట్టి స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న వారిని అక్కడి నుంచి గెంటేశారు" అని ఆరోపించింది. టెక్నాలజీ ఈవెంట్ అయ్యుండి కూడా ఇంటర్నెట్ సరిగ్గా లేకపోవడంలో చాలా డెమోలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. మరీ దారుణంగా ఒక డిజిటల్, టెక్ ఈవెంట్‌కు ల్యాప్‌టాప్‌లను, కెమెరాలను నిషేధించడం విడ్డూరంగా ఉందని పేర్కొంది. చివరికి ఫుడ్ స్టాల్స్‌లో కూడా డిజిటల్ పేమెంట్లు చేయడానికి ఒప్పుకోలేదని, కేవలం నగదు రూపంలో డబ్బులు చెల్లించాలని కోరం సిగ్గు చేటని కాంగ్రెస్ విమర్శల వర్షం కురిపించింది. కాగా, భారత్ వేదికగా ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్? సమ్మిట్, ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026 జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి టెక్ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు, వ్యవస్థాపకులు, విధాన నిర్ణేతలు (పాలసీ మేకర్లు) తరలివచ్చారు. ఈ సమ్మిట్ చివరి రెండు రోజుల్లో (ఫిబ్రవరి 19, 20) ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా సహా 20 మందికి పైగా దేశాధినేతలు హాజరుకానున్నారు. ప్రధాని మోదీతో వారు ఏఐ భవిష్యత్ గురించి చర్చించనున్నారు.

# మరో మూడు చోట్ల ఎన్నికలు వాయిదా

-మొదటిపేజీ తరువాయి

కాగజ్‌నగర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బీజేపీ మద్దతుతో హస్తం పార్టీ దక్కించుకుంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ చెందిన షాహిన్ సుల్తానా ఎన్నికయ్యారు.

డోర్నకల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. మున్సిపల్ ఛైర్ పర్సన్?గా కొండేటి రాజకుమారి, వైస్ ఛైర్ పర్సన్‌గా మాద లావణ్యను ఎన్నికున్నారు.

జనగామ, తొర్రూర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర ఉత్కంఠ మధ్య జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బలాబలాలు సమానంగా ఉన్నాయి. దీంతో అధికారులు లాటరీ తీశారు. లాటరీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఛైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ 2 మున్సిపాలిటీలూ కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. ఈ మేరకు అధికారులు వెల్లడించారు.

సుల్తానాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బిరుదు కృష్ణ, వైస్ ఛైర్‌పర్సన్‌గా పుష్పలత ఎన్నికయ్యారు.

జహీరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ దక్కించుకుంది. ఛైర్మన్‌గా యూనుస్ ఎన్నికయ్యారు. ముగ్గురు స్వతంత్రులు, ఇద్దరు ఎంఐఎం సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎంపీ సురేష్ షెట్కార్ ఓటు వేశారు.

ఇంద్రేశం మున్సిపాలిటీని మాత్రం బీఆర్ఎస్ దక్కించుకుంది. ఛైర్‌పర్సన్‌గా కె. ప్రమీల, వైస్ ఛైర్మన్‌గా హరీశ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక వాయిదా పడింది. ఇరువర్గాల గొడవతో ప్రత్యేకాధికారి సతీష్ కుమార్ ఎన్నిక వాయిదా వేశారు. కోరం వచ్చినా అధికారులు ఎన్నిక నిర్వహించలేదు. ఎన్నిక చేపట్టాలని బీఆర్ఎస్ (10), సీపీఐ (4) సభ్యుల డిమాండ్ చేశారు. మంత్రి వివేక్, ఎంపీ వంశీ పార్టీ అభ్యర్థులతో కలిసి బయటకు వెళ్లారు. ఎన్నికల గదిలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దురుసుగా ప్రవర్తించారని వివేక్ ఆరోపించారు.

కాంగ్రెస్ సభ్యులు నిబంధనలు ఉల్లంఘించారని బీఆర్?ఎస్ నేతలు ఆరోపించారు. ప్రమాణ స్వీకారం తర్వాత అధికారులు కావాలని 10 నిమిషాలు విరామం ఇచ్చారని, తమని కిడ్నాప్ చేయాలని కాంగ్రెస్ పథకం వేసిందని ఆరోపించారు. ఎన్నిక జరిగే సమావేశం మంత్రి వివేక్ ప్రసంగించడానికి అధికారులు అవకాశం ఇచ్చారని, బీఆర్?ఎస్, సీపీఐ బలాన్ని చూసి వివేక్ జీర్ణించుకోలేక పోయారని విమర్శించారు. సజావుగా జరపాల్సిన ఎన్నికలను ఉద్దేశ్యపూర్వకంగానే వాయిదా వేశారని అన్నారు.

నిర్మల్ జిల్లా ఖానాపూర్?లోనూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రెండో రోజు కోరం లేకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను ఎస్ఈసీ వాయిదా వేసింది. ఎన్నికపై హైకోర్టు నుంచి స్టే రావడంతో అధికారులు వాయిదా వేశారు. 19 వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అపహరణకు గురయ్యాడని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కౌన్సిలర్ యాదగిరి కుమారుడు కిడ్నాప్‌పై హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఎల్లుండిలోపు యాదగిరిని తమ ఎదుట హాజరుపర్చాలని హైకోర్టు ఆదేశించింది. అనూహ్యంగా ఉదయం బీఆర్ఎస్ క్యాంపులో కౌన్సిల్ ఎన్నికకు యాదగిరి హాజరయ్యారు. ఛైర్మన్ ఎన్నిక పూర్తయిన తర్వాత అధికారులకు కోర్టు ఆదేశాలు అందాయి. స్టే కారణంగా బీఆర్ఎస్ ఛైర్మన్ అభ్యర్థికి ధ్రువీకరణపత్రం ఇవ్వలేదు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేశాయి.

కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి : తొర్రూర్ మున్సిపాలిటీ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఉద్రిక్తత తలెత్తడంతో దయాకర్ రావును నర్సింహుల పోలీస్ స్టేషన్?కు తరలించారు. మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తానేం సమాధానం చెప్పాలని కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పని చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల మధ్య ఘర్షణ కారణంగా ఎన్నిక వాయిదా వేసినట్లురిటర్నింగ్ అధికారి సతీష్? ప్రకటించారు.

నిన్న 105 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల ఎన్నిక : తెలంగాణ రాష్ట్రంలోని పురపాలిక సంఘాల్లో 116 పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇవాళ కూడా పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 81 కాంగ్రెస్ పార్టీ దక్కాయి. బీఆర్?ఎస్? 18 చోట్ల, బీజేపీ ఒక చోట (నారాయణపేట) గెలిచాయి. నాలుగు చోట్ల స్వతంత్రులు (ఆదిలాబాద్, భైంసా, మహబూబాబాద్, జమ్మికుంట) ఛైర్మన్ స్థానాలు దక్కించుకొంటే, మరోచోట ఫార్వర్డ్‌బ్లాక్ కైవసం చేసుకొంది.

# 'నాకు సహకరిస్తే నేను నీకు సహకరిస్తా'

మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో నాకు సహకరిస్తే నేను నీకు సహకరిస్తే అనే రీతిలో రాజకీయపార్టీలు వ్యవహరించాయి. పదవుల కోసం అధికార- విపక్షాలు వైరాన్ని పక్కనపెట్టాయి. ఒకచోట బీజేపీ-బీఆర్?ఎస్, మరోచోట బీఆర్ఎస్ - కాంగ్రెస్ ఇంకో చోట కాంగ్రెస్, బీజేపీ కలిసి ముందడుగు వేశాయి. మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ ఎన్నికకి రాజకీయాల్లో ఒకరికి ఒకరు శత్రువులుగా భావించే పార్టీలు పరోక్షంగా మద్దతు ప్రకటించుకున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ స్థానిక రాజకీయ పరిస్థితుల మేరకు వ్యవహరించాయి. ఒకచోట బీజేపీ, బీఆర్ఎస్ మరోచోట బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇంకో చోట కాంగ్రెస్, బీజేపీ కలిసి ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాలు దక్కించుకున్నాయి.

**బీజేపీ గెలిచినా దక్కని ఛైర్‌పర్సన్ పదవి**

ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అధిక స్థానాల్లో బీజేపీ గెలిచినా ఛైర్‌పర్సన్ పదవిని దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ తిరుగు బాటు కౌన్సిలర్ బండారి అనూష హస్తంశిబిరానికి రావడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థులు మద్దతివ్వగా ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఎంఐఎం కౌన్సిలర్ మహ్మద్ రోహిత్ వైస్‌ఛైర్‌పర్సన్ అయ్యారు. ఎంఐఎం కంచుకోటగా ఉన్న భైంసాలో ఈ సారి బీజేపీ తిరుగుబాటు అభ్యర్థి తోముల దత్తారాం ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. 26 వార్డుల్లో ఎంఐఎం-12 గెలిచినా బీజేపీ, కాంగ్రెస్, స్వతంత్రులు కలిసి ఛైర్‌పర్సన్‌గా దత్తారాం, వైస్‌ఛైర్‌పర్సన్‌గా ఎంఐఎం తిరుగుబాటు కౌన్సిలర్ సిద్ధికికి మద్దతు పలికారు.

**ఎక్స్‌అఫీషియో ఓటుతో ఛైర్‌పర్సన్ పదవి**

నర్సాపూర్‌లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 4 వార్డులు గెలుపొందాయి. ఇక్కడ బీజేపీ అభ్యర్థులు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి వైస్‌ఛైర్‌పర్సన్ పదవి తీసుకున్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు బీజేపీ పరోక్షంగా మద్దతిస్తూ గైర్హాజరు కాగా అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎక్స్‌అఫీషియో ఓటుతో ఛైర్‌పర్సన్ పదవి దక్కించుకుంది. ఇస్నాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు ఎక్స్‌అఫీషియో ఓటు బీఆర్ఎస్‌కి వేయగా ఛైర్‌పర్సన్ పదవిని గులాబీ పార్టీ గెల్చుకుంది. జిన్నారంలో బీఆర్ఎస్-8, బీజేపీ-4, కాంగ్రెస్-6 సీట్లు వచ్చాయి. ఇక్కడ బీఆర్ఎస్‌కి బీజేపీ మద్దతుపలకడంతో ఛైర్‌పర్సన్ పదవి బీఆర్ఎస్, వైస్ ఛైర్‌పర్సన్ పదవి బీజేపీ తీసుకున్నాయి.

**ఆమనగల్లో సహకరించుకున్న కాంగ్రెస్, బీజేపీ**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీజేపీ సహకరించుకున్నాయి. ఇక్కడ 15 వార్డుల్లో కాంగ్రెస్-1, బీఆర్?ఎస్ 8, బీజేపీ 6 వార్డులుదక్కాయి. కాంగ్రెస్‌కి బీజేపీ మద్దతిచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఒకరు బయటకు రావడంతో ఆ కౌన్సిలర్‌ను ఛైర్‌పర్సన్‌గా ప్రకటించారు. ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో ఓటుతో ఆ పురపీఠాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది. వైస్‌ఛైర్‌పర్సన్ పదవిని బీజేపీ పొందింది. కామారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్? ఏకమై ఛైర్‌పర్సన్ పదవిని దక్కించుకున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్‌లో బీజేపీ, కాంగ్రెస్ ఏకమయ్యాయి.

**అలియాబాద్‌లో ఏకమైన బీఆర్ఎస్, కాంగ్రెస్**

వనపర్తి జిల్లా అమరచింతలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు చొప్పున వార్డులు గెలిచాయి. సీపీఎం ఒక వార్డులో విజయంసాధించింది. సీపీఎం కౌన్సిలర్ కాంగ్రెస్‌కి మద్దతిచ్చారు. ఆ సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ సువర్ణ హస్తం పార్టీలో చేరగా ఆమెను ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ ప్రకటించింది. మంత్రి వాకిటి శ్రీహరి ఎక్స్‌అఫీషియో ఓటుతో ఆ స్థానాన్ని అధికార కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమై ఛైర్‌పర్సన్ పదవిని దక్కించుకున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్లో బీజేపీ, కాంగ్రెస్ ఒకటైయ్యారు. ఈ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు జరిగాయి. ఒక పార్టీకి మరో పార్టీకి మద్దతు ఇవ్వడమే కాకుండా స్వతంత్రులకు భారీ మొత్తాలు చెల్లించి వారి వైపు తిప్పుకునే ప్రయత్నం చేసి కొన్ని స్థానాలో విజయం గెలిచారు. మొత్తం మీద అన్ని పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లు అయ్యారు.

# గ్రేటర్ కోసం పక్కా వ్యూహం

**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌కు దారితీశాయి. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చాలా సీరియస్‌గా ఫోకస్ చేసింది. ఎన్నికల సైరన్ మోగక ముందే..ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్‌కు మంత్రులను ఇంచార్జ్‌లుగా నియమించి..ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు చేశారు. ఎన్నికలు జరిగేంత వరకు సీరియస్‌గా ఫాలో అప్ చేయడంతో..మెరుగైన ఫలితాలు సాధించింది హస్తం పార్టీ.కొన్ని చోట్ల హంగ్ వచ్చిన వాటిని కూడా నయానో బయానో తమ ఖాతాలోకి వేసుకోగలిగింది కాంగ్రెస్. కానీ హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీల్లో వచ్చిన రిజల్ట్స్ కాంగ్రెస్‌ను కలవరపెడుతున్నాయట. తాము సీరియస్‌గా ఎంత ఫోకస్ చేసినా..హైదరాబాద్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడంతో.. ఫలితాలు ఇలా ఎందుకు వచ్చాయని ఆరా తీస్తున్నారట హస్తం పార్టీ నేతలు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కలున్న నియోజకవర్గాల్లో కూడా ఖాతా తెరవలేకపోయింది. గ్రేటర్ పరిధిలోని 23 అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు పక్కనున్న చేవెళ్ల, మహేశ్వరం, మేడ్చల్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. దాంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక..గ్రేటర్ హైదరాబాద్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి పనిచేస్తున్నారు హస్తం పార్టీ లీడర్లు.రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు అన్ని అస్త్రాలను వాడుతున్నారు. హైదరాబాద్ విషయంలో పాలనా పరమైన సంస్కరణలు తీసుకొచ్చింది ప్రభుత్వం. ఔటర్ రింగ్ రోడ్డు వరకు హైదరాబాద్‌ను విస్తరించి ఉన్న ఏరియాను కోర్..రిజనల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ప్రాంతాన్ని ప్యూర్, మిగతా తెలంగాణ ప్రాంతాన్ని రేర్‌గా విభజిస్తూ..పరిపాలనకు శ్రీకారం చుట్టింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు తోడుగా కొత్తగా ప్యూచర్ సిటీని డెవలప్ చేసే పనిలో పడింది.హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలపై ఇంత ఫోకస్ పెట్టినా.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆశించిన ఫలితాలు రాలేదు. ఎంతో గొప్పగా చెప్పుకునే ప్యూచర్ సిటీ ఏరియాలో ఉండే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ గెలుచుకోలేకపోయింది. ఇక్కడ బీఆర్ఎస్ మెజారిటీ సాధించింది. ప్యూచర్ సిటీకి పక్కనే ఉన్న కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమన్‌గల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్



ఆధిక్యత ప్రదర్శించింది.కానీ బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను తమవైపునకు తిప్పుకుని కారు పార్టీ నేతకు ఛైర్మన్ పోస్ట్ ఇచ్చి పరువు నిలబెట్టుకునే ప్రయత్నం చేసింది కాంగ్రెస్. అలాగే మేడ్చల్ జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలు కూడా హస్తం పార్టీకి దక్కలేదు. మూడు చింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మున్సిపాలిటీలలో ఒక్క అలియాబాద్ మాత్రమే కాంగ్రెస్‌కు దక్కింది. మిగతా రెండుచోట్ల బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్‌లో మెజారిటీ లేకపోయినా..ఇండిపెండెంట్ అభ్యర్థులతో కలిసి పీఠాన్ని చేజిక్కించుకుంది కాంగ్రెస్. పటాన్ చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో కారు జోరు కాంగ్రెస్‌కు కంటిమీద కనుకు లేకుండా చేస్తోందట. ఇక పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీలలో పూర్తిస్థాయి మెజారిటీ సాధించలేకపోయింది హస్తం పార్టీ.హైదరాబాద్ చుట్టుపక్కల చాలాచోట్ల ఇప్పటికీ పట్టు సాధించకపోవడంతో హస్తం పార్టీ నాయకత్వం ఆలోచనలో పడిందట. ఇంత చేసినా.. మున్సిపాలిటీల్లో ఇలాంటి ఫలితాలు రావడంతో..అసంతృప్తితో ఉన్నారట. సిటీ శివారు ప్రాంతాల్లో వచ్చిన ఫలితాల ఎఫెక్ట్..రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉందని భావిస్తున్నారట.జీహెచ్ఎంసీ ఎన్నికలకు రెడీ అవుతున్న కాంగ్రెస్ పార్టీని..హైదరాబాద్‌లో నాయకత్వం లేమి సమస్య ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీన్ని అధిగమించేందుకు రాష్ట్ర నాయకత్వం ఒక ప్లాన్ చేస్తోందట. ఉఊఓఅ కాల పరిమితి ముగిసినా..ఆరు నెలల సమయం తీసుకొని..పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి..ప్రజల్లోకి వెళ్లాలనుకుంటుందట. ఆరు నెలల్లో పరిస్థితిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్న తర్వాతే ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన చేస్తోందట హస్తం పార్టీ.గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం ఇప్పటికే కొన్ని సంస్కరణలు తీసుకొచ్చి..ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి..మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. విభజిత జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా ఆరు నెలల తర్వాతే ఎన్నికలు పెట్టాలని చూస్తోంది. ఆరు నెలల తర్వాతైనా అధికార కాంగ్రెస్ పట్టు సాధిస్తుందా.? లేక పరిస్థితులు అనుకూలంగా లేవని కార్పొరేషన్ ఎన్నికలపై మళ్లీ ఆలోచనలో పడుతుందా అనేది వేచి చూడాలి.

## త్వరలో పర్యటిస్తా

-మొదటిపేజీ తరువాయి

అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని అన్నారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి**

నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని అధికారులకు సూచించారు. త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తానని వెల్లడించారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం రేవంత్? రెడ్డి సమీక్ష జరిపారు.

**అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి..**
**సస్పెండ్ చేస్తానని వార్నింగ్**

తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో ఈరోజు నిర్వహించిన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులను సస్పెండ్ చేస్తాను" అని హెచ్చరించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట్ల పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని చెప్పారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రభుత్వ కార్యక్రమాలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని అన్నారు. అనధికార బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని సూచించారు. అన్ని పార్కుల వివరాలు సేకరించాలన్నారు.

## ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీ

-మొదటిపేజీ తరువాయి

జరిగే ఈ సదస్సులో పలు సంస్థలతో ఒప్పందాలు జరగనున్నాయి. లైఫ్ సైన్సెస్, ఫార్మా, మెడ్ టెక్ రంగాల వేదిక అయిన బయో ఆసియా సదస్సు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఫార్మా, లైవ్ సెన్సెస్ రంగంలో దేశ విదేశాలకు చెందిన సీఈఓలు శాస్త్రవేత్తలు, నిపుణులు సమ్మిట్‌లో పాల్గొన్నారు. ముందస్తు విజన్, ప్రభుత్వ పాలసీలతో రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో 73 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యమని, భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీపడుతున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలలో మీరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

"హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది. రెండేళ్లలో జీవవిజ్ఞాన రంగంలో రూ.73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు. ఇటీవల దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ ప్రకటించాం. ప్రపంచస్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో' ప్రారంభించాం. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యం. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టి జీసీసీలను స్థాపించాలి. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, యువత మీ విజయ భాగస్వాములుగా ఉంటారు. హైదరాబాద్ ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుంది."

ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెడికల్ టూరిజం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తోందని, అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నందున 40 దేశాలకు పైగా ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు.

"ఫార్మా రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 14 బిలియన్ వ్యాక్సిన్ల ఉత్పత్తి. ప్రపంచ ఉత్పత్తిలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోంది. తెలంగాణ బలం పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలకే పరిమితం కాదు. గ్లోబల్ హెల్త్ కేర్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ నిలుస్తోంది. సంక్లిష్ట హృద్రోగ, ఐవీఎఫ్, మోకీళ్ల మార్పిడి చికిత్సలు జరుగుతున్నాయి. అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నాయి."- శ్రీధర్‌బాబు, మంత్రి

**హైదరాబాద్‌లో ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్**

హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇప్పటికే అనేక ప్రముఖ లైఫ్ సైన్సెస్ సంస్థలు హైదరాబాద్ నగరం గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీఎస్?) స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్తు దృష్ట్యా భారత్? ఫ్యూచర్? సిటీలో జీసీసీల కోసం ప్రత్యేక జోన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ముఖ్యంగా అంతర్జాతీయ లైఫ్ సైన్సెస్ సంస్థల ఇన్నోవేషన్ సెంటర్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయోఏసియా -2026 సదస్సు సందర్భంగా పలు అంతర్జాతీయ జీవ విజ్ఞాన సంస్థల ఉన్నతాధికారులు, ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పెట్టుబడులపై చర్చించారు. ఈ భేటీలో పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఒపెల్లా హెల్త్‌కేర్ అనే గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ సంస్థ 42,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీసీసీ కార్యకలాపాలను విస్తరించుతూ వచ్చే ఏడాదిలో 500 ఉద్యోగాలను సృష్టించనుంది. ఝఎంఅఅసీ ాఅఅఝశ్రీ ఎఝశ్రీష్త్ర అనే సంస్థ, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 టీకా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, పందులు జలచరాల కోసం టీకాలు తయారు చేస్తోంది. ట్రైడెన్స్ ఇంక్ సంస్థ, హైదరాబాద్‌లో ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ మరియు లైఫ్ సైన్సెస్ విశ్లేషణలపై దృష్టి సారించనుంది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండి, సంస్థ యొక్క గ్లోబల్ కార్యకలాపాలకు మద్దతు అందిస్తుంది. సంస్థ, హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారత లైఫ్ సైన్సెస్ రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కొత్త భారీ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనుంది.

## జీవన్ రెడ్డికి కాంగ్రెస్ షాక్..

**కరీంనగర్ :** జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాలు తీవ్రంగా ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు తమ వర్గానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి వారి మధ్య సయోధ్య కుదర్చేందుకు చర్చలు జరిపారు. చివరికి కాంగ్రెస్ అధిష్టానం ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డికి బిగ్ షాకిచ్చింది. జగిత్యాల చైర్మన్ పీఠం సంజయ్ వర్గానికే కట్టబెడుతూ నిర్ణయించింది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా చైర్‌పర్సన్‌ను ఎన్నుకోవాలంటే కనీసం 25 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 23 చోట్ల, స్వతంత్రులు 15 చోట్ల గెలుపొందారు. బీజేపీ ఆరు, బీఆర్ఎస్ నాలుగు, ఎంఐఎం రెండు స్థానాలు గెలుచుకుంది.కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం నుంచి 33 మంది పోటీ చేయగా 14మంది, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం నుంచి 17 మంది పోటీ చేయగా తొమ్మిది మంది విజయం సాధించారు. స్వతంత్రుల్లో తొమ్మిది మంది జీవన్ రెడ్డి వర్గం కాగా.. నలుగురు ఎమ్మెల్యే వర్గీయులు, ముగ్గురు బీజేపీ రెబల్స్ ఉన్నారు.ఈ క్రమంలో చైర్మన్ పీఠం కోసం జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ పోటీ పడ్డారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు రంగంలోకి దిగారు. జీవన్ రెడ్డితో పలు దఫాలుగా చర్చలు జరిపారు. ఈ చర్చల్లో భాగంగా సంజయ్ వర్గానికి చైర్‌పర్సన్ పదవి అప్పగించేందుకు నిర్ణయించారు.జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా సంజయ్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. భవిష్యత్తులో జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ పదవుల విషయంలో ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్దలు జీవన్ రెడ్డికి హామీ ఇవ్వడంతో ఆయన వెనక్కు తగ్గినట్లు తెలిసింది.

# సంపాదకీయం

## ప్రపంచ భద్రతపై ‘అణు’మేఘాలు!

అమెరికా –రష్యా దేశాల మధ్య అణ్వాయుధాల నియంత్రణకు మిగిలి ఉన్న ఏకైక రక్షణ కవచం ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం ముగిసింది. 2026 ఫిబ్రవరి 5తో దీని గడువు తీరిపోగా.. రెండు దేశాలూ మంకుపట్టు వీడకపోవడంతో.. కొత్త ఒప్పందం కుదరలేదు. దీంతో ప్రపంచ భద్రతను ప్రమాదంలోకి నెట్టింది. యావత్ భూమండలాన్ని నాలుగైదుసార్లు బూడిద చేయగల స్థాయి అణ్వాయుధాలు ఇప్పటికే ఈ రెండు దేశాల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. సాధ్యమైనంత త్వరగా కొత్త ఒప్పందం కుదరకపోతే.. ఈ రెండు దేశాల మధ్య మళ్లీ ‘న్యూక్లియర్’ రేస్ ప్రారంభమయ్యే ప్రమాదం పొంచిఉంది. అదే జరిగితే మానవాళి మనుగడకే పెను ముప్పు వాటిల్లడం ఖాయంగా కనిపిస్తోంది. మాన్‌హట్టన్ ప్రాజెక్టు పేరుతో 1942లో అణుబాంబుల తయారీని ప్రారంభించిన అమెరికా.. 1945 జులైలో మొట్టమొదటి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అమెరికాను చూసి సోవియట్ యూనియన్ 1943లో తన అణుబాంబుల తయారీ ప్రాజెక్టును మొదలుపెట్టి 1949లో తొలి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అప్పటి నుంచి అగ్రరాజ్యాలుగా ఉన్న ఆ రెండు దేశాల మధ్య న్యూక్లియర్ రేస్ ప్రారంభమైంది. మధ్యలో కొన్ని ఒప్పందాలవల్ల వాటిని నియంత్రించగలిగినా.. ఇప్పటికీ ఆ రెండు దేశాల దగ్గర అణ్వాయుధాలు గుట్టలుగా పడి ఉన్నాయి. అంతర్జాతీయ రక్షణ సంస్థల అంచనాల ప్రకారం ప్రస్తుతం అమెరికా వద్ద 5,044 న్యూక్లియర్ వెపన్స్ ఉండగా.. అదే రష్యా వద్ద 5,580 అణు బాంబులు ఉన్నాయి. అణ్వాయుధాలతో ప్రపంచానికి తీవ్ర ప్రమాదమని గుర్తించిన ఈ అగ్రరాజ్యాల గత పాలకులు వీటి నియంత్రణ కోసం కొన్ని ఒప్పందాలు చేసుకొని పాటించారు. 1970 దశకంలో కుదుర్చుకున్న కుదిరిన ‘సాల్ట్– 1’, ‘సాల్ట్– 2’ ఒప్పందాల వల్ల అణ్వాయుధాల తయారీ పరుగుకు కొంత మేరకు బ్రేకులుపడ్డాయి. 1987లో కుదిరిన ‘ఐఎన్ఎఫ్’ ఒప్పందం ద్వారా మధ్యశ్రేణి దూరం వెళ్లే క్షిపణులను పూర్తిగా నిషేధించారు. అయితే 2019లో అమెరికా దీని నుంచి వైదొలగింది. సోవియట్ యూనియన్ విడిపోతున్న సమయంలో 1991లో కుదిరిన ‘స్టార్ట్–1’ ఒప్పందం చరిత్రలోనే అతిపెద్ద నిరాయుధీకరణకు దారితీసింది. అప్పుడు చాలా వరకు అణువార్ హెడ్లను నిర్వీర్యం చేశారు. ‘స్టార్ట్–2’ ఒప్పందం ద్వారా మల్టిపుల్ వార్ హెడ్లను నిషేధించే ప్రయత్నం జరిగింది. 2002 వచ్చిన ‘సార్ట్’ లో వచ్చిన వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం రెండు దేశాల మధ్య ఆయుధాలను గణనీయంగా తగ్గించింది. చివరగా 2010లో కుదిరిన ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం ద్వారా రెండు దేశాలు మోహరించే అణ్వాయుధాల సంఖ్యను 1,550 కే పరిమితం చేసింది. ఇప్పుడు ఈ గడువు తీరిపోవడంతో పాత కథ మళ్లీ మొదటికొచ్చింది. అమెరికా –రష్యా దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరడానికి అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నిజానికి న్యూ స్టార్ట్ ఒప్పందం గడువు ముగిసే సమయానికి.. ఎలాంటి షరతులు లేకుండా దీన్ని కనీసం ఒక ఏడాది పాటు స్వచ్ఛందంగా పొడిగించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రతిపాదన తెచ్చారు. కానీ అమెరికా దానికి ససేరా అన్నది. అయితే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలుపెట్టిన తర్వాత అమెరికా –రష్యా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికా తమను వ్యూహాత్మకంగా ఓడించాలని చూస్తున్నదని, అణు స్థావరాల తనిఖీలను రష్యా నిలిపి వేసింది. అమెరికా అధికారులు తమ భూభాగంలోకి అడుగుపెట్టడానికి వీల్లేదని చెప్పింది. దీంతో తనిఖీలకు అనుమతించకుండా.. కేవలం కాగితాలద ఒక ఏడాది ఒప్పందం పొడిగిస్తామంటే పారదర్శకత ఉండదని అమెరికా వాదించింది. మరోవైపు కొత్త మెరుగైనా ఒప్పందం కావాలని, చైనాను చేర్చాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేసింది. కేవలం రష్యా, అమెరికా మాత్రమే ఒప్పందం చేసుకుంటే లాభం లేదని, ఇప్పుడు చైనా కూడా విపరీతంగా అణుబాంబులను తయారు చేస్తున్నదని, కాబట్టి చైనాను కూడా ఈ ఒప్పందంలో కలపాలని అమెరికా పట్టుబడుతున్నది. చైనా దీనికి ఒప్పుకోవడం లేదు. దీంతో చర్చలు ఆగిపోయినట్టు తెలుస్తున్నది. గత ఒప్పందాల వల్ల ఒక దేశం మరో దేశానికి సంబంధించి అణు స్థావరాలను 18 సార్లు తనిఖీ చేసే అవకాశముండేది. కొత్త ఒప్పందం కుదరకపోవడంతో ఆ అవకాశం లేదు. దీంతో పారదర్శకత లోపించి.. ఒకరిపై ఒకరు అనుమానంతో రెండు దేశాలూ అధిక సంఖ్యలో అణ్వాయుధాలు తయారు చేసే ప్రమాదమున్నది. పరిమితులు లేకపోవడంతో పాతవాటినీ ఆధునీకరించడంతోపాటు కొత్త వాటిని కూడా తయారు చేసుకునే వీలుంది. దీనికి తోడు ఇప్పుడు ఎఐ టెక్నాలజీ కూడా వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను న్యూక్లియర్ వెపన్స్‌కు వాడితే.. ఏ చిన్న టెక్నికల్ పొరపాటు జరిగినా.. మనుషులతో సంబంధం లేకుండానే.. బాంబులు వాటంతట అవే ప్రయోగించబడే ముప్పు సైతం పొంచి ఉన్నది. ఈ ఆయుధాల రేసుకోసం వినియోగించే అధిక వ్యయం వల్ల ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సైతం పక్కనపెట్టే ప్రమాదమున్నది. రెండు దేశాల మధ్య పంతాలు చూస్తుంటే.. ఇప్పటికిప్పుడు కొత్త ఒప్పందం కుదిరే పరిస్థితులు కనిపించడం లేదు. కానీ పరిష్కార మార్గాలు పూర్తిగా మూసుకుపోలేదు. ముందుగా అమెరికా –రష్యా కనీస స్థాయి చర్చలను పునరుద్ధరించడం అవసరం. డేటా మార్పిడి, పరిమిత తనిఖీలు, కొత్త సాంకేతిక ఆయుధాలపై ప్రత్యేక చర్చా వేదికలు ఏర్పాటు చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి వంటి వేదికలను మరింత సక్రియంగా ఉపయోగించాలి. భద్రత కోసం రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి.. దౌత్యమార్గాలను ఎంచుకోవాలి. భారత్, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ లాంటి దేశాలను సైతం కలుపుకొని పోయి.. అందరూ కలిసి ఒకే వేదికపై మాట్లాడుకోవాలి. ఎందుకంటే అణుయుద్ధం వస్తే గెలిచే దేశం అంటూ ఏదీ ఉండదు. మిగిలేది బూడిద మాత్రమే అనే విషయాన్ని అగ్రరాజ్యాల పాలకులు గుర్తించాలి.

# వంటనూనెల్లో స్వావలంబన దిశగా తెలంగాణ




భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వంట నూనెల దిగుమతి భారం ఒక తీరని లోటుగా మారుతోంది. ఏటా సుమారు రూ. 1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని మనం కేవలం పామ్ ఆయిల్ దిగుమతుల కోసమే వెచ్చిస్తున్నాం. ఈ నేపథ్యంలో, దేశాన్ని వంట నూనెల రంగంలో ‘ఆత్మనిర్భర్’ గా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకమైన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్‌ను ప్రవేశపెట్టాయి.. ఈ లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం, ముఖ్యంగా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఒక నిశ్శబ్ద విప్లవానికి నాంది పలికింది. తెలంగాణ ప్రభుత్వం వంట నూనెల దిగుమతి భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది. కేవలం సాగుకే పరిమితం కాకుండా, దానిని పారిశ్రామికాభివృద్ధితో అనుసంధానించటం ద్వారా రాష్ట్ర గ్రాణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మారుస్తోంది. ఆయిల్ పామ్ సాగు కేవలం పొలాల్లోనే కాకుండా, పరిశ్రమల స్థాపనలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. పండించిన గెలలను (ఈఈః) తక్షణమే ప్రాసెస్ చేయాల్సి ఉండటంతో, ప్రతి సాగు జోన్‌లో ప్రాసెసింగ్ మిల్లుల నిర్మాణం యుద్ధ ప్రతిపాదికన జరుగుతోంది. ఉపాధి విషయానికి వస్తే ఒక్కో ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా వందలాది మందికి నేరుగా, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. ఒకప్పుడు ఆయిల్ పామ్ అంటే కేవలం కోస్తా తీర ప్రాంత పంట అనే అపోహ ఉండేది. కానీ నేడు తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఈ పంట ఆశాజనకమైన ఫలితాలను ఇస్తోంది. క్షేత్రస్థాయిలో మేము గమనించిన ప్రధాన మార్పు ‘ప్రభుత్వ భరోసా’. గతంలో కొన్ని ప్రైవేటు కంపెనీల వైఫల్యాల వల్ల రైతుల్లో నెలకొన్న అపనమ్మకాన్ని తొలగించి, ఆయిల్ ఫెడ్ నేరుగా రంగంలోకి దిగడం సాగు విస్తరణకు బలమైన ఊతాన్నిచ్చింది. ఈ విప్లవం విజయవంతం కావడం వెనుక వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీజీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిల సమన్వయం కీలకమైంది. ప్రతి జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్లు ఉండాలన్నది మంత్రి ఆశయం. ప్రైవేటు కంపెనీలు జాప్యం చేస్తే, ఆ జోన్లను రద్దు చేసి ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు అప్పగిస్తామని ఆయన కఠినంగా వ్యవహరిస్తూ, పనులను వేగవంతం చేస్తున్నారు.. ఆయిల్ ఫెడ్ చైర్మన్ హోదాలో క్షేత్రస్థాయిలో ఉమ్మడి 10 జిల్లాల్లో పది లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో రైతుల్లో నమ్మకాన్ని నింపుతున్నారు. ఉమ్మడి పది జిల్లాలలో 10 లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, రైతులకు సాంకేతిక ఆర్థిక భరోసాను అందిస్తున్నారు. ఆయిల్ పామ్ రైతుకు ఒక రకంగా ‘పెన్షన్’ వంటి పంట. సంప్రదాయ పంటలతో పోలిస్తే ఇది అత్యధిక ఆదాయాన్నిస్తుంది. ఒక ఎకరా తోట ద్వారా ఏడాదికి సగటున (ప్రారంభంలో 6 నుంచి ఆ పైన) 10 నుండి 12 టన్నుల గెలల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం టన్ను ధర సుమారు ?20,456- (జనవరి 2026 నాటికి) ఉంది. అంటే, ఎకరాకు అన్ని ఖర్చులు పోను ఏడాదికి ? 1.5 లక్షల నుండి? 2 లక్షల నికర ఆదాయం రైతుకు లభిస్తుంది. సూక్ష్మ నీటి పారుదల ద్వారా ఇతర పంటల కంటే 40% నీటిని ఆదా చేయవచ్చు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట వద్ద ఆయిల్ ఫెడ్ నిర్మించిన ప్రాసెసింగ్ మిల్లు తెలంగాణ గర్వించదగ్గ సాంకేతిక అద్భుతం. సుమారు ?300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ మిల్లు ఆరంభ దశలో గంటకు 30 మెట్రిక్ టన్నుల గెలలను క్రష్ చేసే సామర్థ్యం కలిగి ఉంది, దీనిని భవిష్యత్తులో 60 ఖఉ కి విస్తరించే అవకాశం ఉంది. ఇది ‘జీరో వేస్ట్’ టెక్నాలజీతో పని చేస్తుంది. ఇక్కడ వెలువడే వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలు కూడా అనుసంధానించబడి ఉన్నాయి. ఇది రైతులకు స్థానికంగానే మార్కెటింగ్ భరోసాను కల్పిస్తోంది. ఇందులో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, అత్యాధునిక రిఫైనరీ మరియు నీటి పునర్వినియోగం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇది సిద్దిపేటతో పాటు యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబాబాద్, గద్వాల్, నారాయణపేట జిల్లాల రైతులకు కూడా ప్రయోజనం చేకూ ర్చనుంది. గతంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ ధృవీకరించిన మేలురకం మొక్కలను మాత్రమే సరఫరా చేస్తోంది. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, ఇతరులకు 90% డ్రిప్ రాయితీనిస్తోంది. అలాగే, మొక్కలు నాటిన మొదటి నాలుగేళ్లలో నిర్వహణ కోసం ఎకరానికి సుమారు ?52,000 వరకు రాయితీ నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయబడుతోంది. తెలంగాణను ‘ఆయిల్ పామ్ హబ్’గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ జిల్లాల రైతులు అద్భుతంగా స్పందిస్తున్నారు. ప్రైవేటు సంస్థ ల వైఫల్యం తర్వాత పగ్గాలు చేపట్టిన ఆయిల్ ఫెడ్, నర్మెట్ట, బీచుపల్లి ఫ్యాక్టరీల ఏర్పాటు ద్వారా పారిశ్రామిక తోడ్పా టును అందిస్తోంది. జర్నలిజం సమాచారాన్ని విశ్లేషిస్తే, లైజనింగ్ వ్యవస్థ దాన్ని అమలులోకి తెస్తుంది. ఈ రెండింటి సమన్వయంతో తెలంగాణ రైతు పాలిట ఆయిల్ పామ్ సాగు నిజమైన ‘అక్షయ పాత్ర’గా నిలవబోతోంది.

# సర్వదేవతావ్రతాల పూజలకు ఉద్దిష్టం ఫాల్గుణం

శ్రీమహావిష్ణువుకు ఇష్టమైన మాసాల్లో ఫాల్గుణం ఒకటి. పూర్ణిమ తిథిలో చంద్రుడు పూర్వ ఫల్గుణి లేదా ఉత్తర ఫల్గుణి నక్షత్ర సపంలో సంచరిస్తే, ఆ మాసాన్ని ‘ఫాల్గుణి’గా పరిగణిస్తారు. ప్రధానంగా విష్ణు ప్రీతికరం అంటోంది భాగవతం. చైత్రాది మాసాల క్రమంలో చిట్ట చివరిది ఫాల్గుణం. ఇంతకు ముందు పదకొండు నెలల్లో చేసిన దేవతా పూజలు, వ్రతాలు ఈ చివరి మాసంలో మరో సారి ఆచరించడం విశేషం. అందుకే సర్వ దేవతా వ్రత సమాహారంగా, సర్వవ్రత సింహావ లోకనంగా కనిపిస్తుంది ఫాల్గుణ మాసం. ఫాల్గుణ మాసంలో ప్రతి తిథికీ ఒక ప్రత్యేకత ఉంది. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి పన్నెండు రోజులు పయోవ్రతం ఆచరించి మహా విష్ణువుకు క్షీరాన్నం నివేదిస్తే అభీష్ట సిద్ధి కలుగుతోందని భాగవత పురాణం వివరిస్తోంది. ఆదితి పయోవ్రతం ఆచరించి వామనుడిని పుత్రుడిగా పొందింది. విష్ణుపూజకు ‘పయోవ్రతం’ విశిష్టమైంది. దీన్ని శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభించి పన్నెండు రోజుల పాటు కొనసాగిస్తారు. సపంలోని నదుల్లో స్నానమాచరించి, సూర్యుడికి అర్ఘ్యమిచ్చి, విష్ణువును షోడశోపచారాలతో పూజించి, పాలను నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. పయస్సు అంటే పాలు. అదితి ఈ వ్రతం ఫలితం వల్లే వామనుడు జన్మించాడట. హరిహరసుతుడు అయ్యప్ప స్వామి, పాలకడలి నుంచి లక్ష్మీదేవి ఇదే మాసంలో జన్మించారు. ఇక మహాత్ములైన శ్రీకృష్ణ చైతన్యులు, రామకృష్ణ పరమహంస, స్వామి దయానంద సరస్వతిలు జననం కూడా ఈ మాసంలోనే జరిగింది. అర్జునుడి జన్మ నక్షత్రం కూడా ఇదే కాబట్టి ‘ఫల్గుణ’ అనే పేరుంది. కురు పాండవుల్లో కొందరు ఫాల్గుణ మాసంలో జన్మించినట్లు చెబుతారు. ఫాల్గుణ బహుళ అష్టమినాడు ధర్మరాజు, ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రోజున భీముడు, దుర్యోధనుడు, దుశ్శాసనులు జన్మించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరుల్ని శుద్ధ తదియనాడు పూజించి నైవేద్యం సమర్పిస్తారు. ఈ మాసంలో రెండు రోజులు వినాయకుణ్ని ఆరాధిస్తారు. శుక్ల పాడ్యమి, చతుర్థినాడు అవిఘ్న, పుత్ర గణపతి వ్రతాల్ని ఆచరిస్తారు. శుద్ధ ద్వాదశి పయోవ్రతానికి చివరిరోజు. ఈ రోజున నరసింహస్వామిని పూజిస్తారు. దివ్యౌషధంగా భావించే ఉసిరిని శుద్ధ ఏకాదశినాడు పూజించి, ఆ చెట్టు వద్దనే ‘అమలక ఏకాదశి’ వ్రతం నిర్వర్తిస్తారు. దీన్ని ‘అమృత ఏకాదశి’ గా పరిగణిస్తారు. మదురైలోని నాక్షీ సుందరేశ్వరుల కల్యాణం రోజు ఇది. అందుకే శివపూజ చేస్తారు. వసంత పంచమి నుంచి ఫాల్గుణ పూర్ణిమ ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుంది. కనువిందు చేస్తుంది. చలి పూర్తిగా తగ్గదు. నులివెచ్చదనం ప్రాణానికి హాయి కలిగిస్తుంటుంది. ఫాల్గుణ మాసంలో అతి ముఖ్యమైంది వసంతోత్సవం. ఇది కాముని పండుగ, హోలికా పూర్ణిమ, కామ దహనం పేరుతో ప్రఖ్యాతి చెందింది. ఈ పర్వదినాన శివుడు, మన్మథుడు, కృష్ణుడు, లక్ష్మీదేవి పూజలందు కుంటారు. ఫాల్గుణ మాసంలో పూర్ణిమ రోజున హోలీ పండుగను నిర్వహిస్తుంటారు. ఈ పూర్ణిమ శక్తితో కూడినది. ఏ సంవత్సరమైనా పూర్ణిమ, ఉత్తర ఫల్గుణి కలిసి వస్తే ఆ రోజున మహాలక్ష్మిని షోడశోపచారాలతో ఆరాధించి లక్ష్మీ అష్టోత్తర శతనామాలు కనకధారా స్తోత్రాలను పారాయణం చేయడం మంచిది. హోళి రోజున లక్ష్మీదేవిని ఆరాధిస్తే సమస్త శుభములు కలుగుతాయని పెద్దలవాక్కు. కొన్ని దక్షిణాది ఆలయాలలో ఫాల్గుణ పూర్ణిమను చాలా గొప్పగా చేస్తారు. ఫాల్గుణ బహుళ పాడ్యమినాడే రావణుడితో యుద్ధానికి వానర సైన్యాన్ని వెంటబెట్టుకొని శ్రీరాముడు లంకకు వెళ్లాడు. చవితినాడు ‘సంకట గణేశ’ వ్రతం ఆచరిస్తారు. బహుళ అష్టమి నాడు సీతాదేవి భూమి నుంచి ఆవిర్భవించింది. ఫాల్గుణంలో గోదానం, ధనదానం, వస్త్రదానం, గోవిందుడికి ప్రీతి కలిగిస్తాయని శాస్త్రవచనం. అందుకే ఆ రోజున రామాయణాన్ని చదివి, సీతారాముల్ని కొలుస్తారు. ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు రావణ కుమారుడు ఇంద్రజిత్తు, లక్ష్మణుడు మధ్య ప్రారంభమైన సమరం త్రయోదశి దాకా కొనసాగింది. రావణ బ్రహ్మను శ్రీరాముడు అమావాస్య రోజు వధించాడు. బహుళ అమావాస్య నాడు పితృదేవతలకు పిండప్రదానం చేసి, అన్నదానం చేస్తారు.

# అందరి సంక్షేమం కోసమే ‘ఏఐ’




గ్లోబల్ సౌత్, న్యూఢిల్లీ వేదికగా తొలిసారి జరుగుతున్న “ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026” ఫిబ్రవరి 16 – 20 వరకు ఐదు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. “పీపుల్, ప్లానెట్, పోగ్రేస్ (ప్రజులు, భూగ్రహం, ప్రగతి” అనే మూడు సూత్రాల ఆధారంగా నిర్వహిస్తున్న ఈ ఏఐ సమ్మిట్–2026లో 30 దేశాలకు పైగా ప్రతినిధులు 700లకు పైగా ప్రతిపాదనలతో పాల్గొంటున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ – ఏఐ) సాంకేతికతను పునాదిగా చేసుకొని అభివృద్ధి, పాలన, ప్రజా సేవల అమలులో మెరుగైన విధానాలు అవలంబించడానికి మార్గం సుగమం అయ్యింది. వికసిత్ భారత్–2047 లక్ష్యాలను చేరడానికి ఏఐ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. న్యూఢిల్లీ భారత్ మండపం వేదికగా జరుగుతున్న “ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026”ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ, ఇండియా ఏఐ మిషన్, డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా అనబడే సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. భారత ఆర్థిక ప్రగతి వేగాన్ని పెంచడం, మెరుగైన ఫలితాలను పాలనలో సంస్కరణలు చేయడం, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం లాంటి లక్ష్యాల సాధనలో ఏఐ పక్రియను మరింత లాభదాయకంగా వినియోగించడానికి ఈ వేదిక మార్గాలను సూచిస్తుంది. సమ్మిట్ త్రిసూత్రాల్లో “ప్రజలు, భూగ్రహం, ప్రగతి (పీపుల్, ప్లానెట్, పోగ్రేస్)” లను నిర్ణయించుకొని చర్చలు జరుపుతున్నది. ప్రజారోగ్యం(టెలీమెడిసిన్, రోగ నిర్ధారణ, ఔషధ ఆవిష్కరణ), వ్యవసాయం –గ్రాణాభివృద్ధి, (వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ ఉత్పత్తులు పెంచడం, రైతుల ఆదాయం పెంచడం), విద్య(అనువాదాలు, 24/7 బోధనలు, అన్ని స్థాయిల విద్యార్థులకు బోధనలు), ఆర్థికం – వాణిజ్యం (ఆర్థిక భద్రత, సమ్మిళిత అభివృద్ధి, సేవల్లో దక్షత పెంచడం, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట), పాలన – ప్రజా సేవలు(తీర్పుల అనువాదం, సేవలను అర్హులకు అందించడం, పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన పాలన) లాంటి రంగాల్లో ఏఐని వినియోగించి సమూల సానుకూల మార్పులు చేయడానికి అత్యాధునిక ఏఐ టెక్నాలజీ వాడనున్నారు. ప్రజల శ్రేయస్సుతో పాటు భూగ్రహంపై వెలసిన కాలుష్య మబ్బులను తొలగించడం, సమగ్ర ప్రగతికి బాటలు వెయడానికి ఏఐ సాంకేతికతను వినియోగించడం క్రమంగా పెరుగుతోంది. ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026 వేదికగా మూడు సూత్రాలు (పీపుల్, ప్లానెట్, పోగ్రేస్), ఏడు చక్రాలను నిర్ణయించుకొని ముందుకు సాగుతున్నది. ఏఐ సమ్మిట్‌లో చర్చించే ప్రధానమైన ఏడు చక్రాల్లో యువ భారత మానవ వనరుల అభివృద్ధి, సామాజిక సాధికారతకా సమ్మిళిత అభివృద్ధి, సురక్షిత – నమ్మకమైన ఏఐ టెక్నాలజీ, స్థితిస్థాపకత–ఇన్నోవేషన్–ఎఫిషియెన్సీ, ఏఐ సమ్మిళిత సైన్స్ వినియోగం, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తేవడం, ఆర్థిక ప్రగతి – సామాజిక శ్రేయస్సుకు ఏఐ అనే అంశాలను గుర్తించారు. ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026లో ప్రధాన “గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజెస్” అంశాలుగా ఏఐ ఫర్ ఆల్(అందరికీ ఏఐ), ఏఐ ఫర్ హర్ (మహిళలకు ఏఐ), ఏఐ ఫర్ యూత్ (యువతకు ఏఐ), ఏఐ పరిశోధనలు, భారత ఏఐ పరిశోధకులు(థింక్ ట్రూనర్స్) అనబడే రంగాలను ఎన్నుకున్నారు. భారతదేశం స్వయం సమృద్ధిని సాధించడం, మౌళిక వనరుల వృద్ధి, డాటాబేస్, సామర్థ్య అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణలకు ఏఐ సాంకేతికత ఊతం ఇవ్వనున్నది. ప్రభుత్వ పారదర్శక పాలన, ప్రజా సంక్షేమ సేవల సమర్థవంతమైన అమలు, పరిశోధనలకు ప్రాధాన్యం పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకోవడానికి ఏఐ టెక్నాలజీ ఉపకరించనుందని ఆశిద్దాం.

# స్ఫూర్తిగా నిలవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మర్రిమడ్ల ఈఎంఆర్ఎస్ లో ఇంచార్జి కలెక్టర్ పరిశీలన**




**రాజన్న సిరిసిల్ల :** ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు. వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతి లోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.

**మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన**

విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం సిద్దం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, పీఆర్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్‌కి సవాల్ విసిరిన ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ :** గజ్వేల్ లో ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మున్సిపల్ నూతన పాలకవర్గం,బి ఆర్ ఎస్ నాయకుల తో కలిసి మీడియ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలు కైవసం చేసుకోవడం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా గజ్వేల్ ప్రజలు మళ్ళీ కేసీఆర్ కె జై కొట్టడం సంతోషంగా ఉందని అన్నారు తెలంగాణ లో మళ్లీ బీఆర్ ఎస్ జెండా ఎగురవేస్తాం. రానున్న రోజుల్లో తెలంగాణ కి మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రి గా గెలుపొంచుకుంటామని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నర సంవత్సరాలు. గడుస్తున్నా. 6.గ్యారంటీలను. అమలు చేయకుండా. పబ్బం గడుపుతూ ప్రజలను మోసం చేస్తు వస్తుంది విమర్శించారు. కాంగ్రె పార్టీ నాయకులు డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం చేశారు గుండా ఇజనీ దుర్వినియోగం చేశారు పోలీస్ లను అడ్డుపెట్టుకొని తమాషాలు చేశారు కానీ ప్రజల తీర్పు కెసిఆర్ వైపు చూపించారు రానున్న రోజుల్లో 9.మండలాల్లో కూడా ఓఖుఅ జిఖుఅ లు కూడా బీఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం.

**రఘునందన్ కి సవాల్ విసిరిన ప్రతాప్ రెడ్డి**

మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిసిన బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులను. కొట్టి రూపాయలకు సంతలో పశువులను అమ్మినట్టు. బీజేపీ కౌన్సిలర్లను అమ్ముకున్నా రఘునందన్ కాంగ్రెస్ బీజేపీ పార్టీలు ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండాలి తూప్రాన్ మున్సిపాలిటీ లో ముగ్గురు బీఆర్ ఎస్ కౌన్సిలర్లను.రూ.3 కోట్ల రూపాయలకు ముగ్గరిని కొన్న కాంగ్రెస్ నాయకుడని ప్రజలు ఓట్లు వేసి. ప్రజలు తీర్పునిస్తే నువ్వు. ప్రజలను మోసం చేసే అమ్ముకుంటావా అని ప్రశ్నించారు. రఘునందన్ నేను ఎక్కడైనా చర్చకు సిద్ధం. నువ్వు సిద్ధమా అని సవాల్ విసిరారు. మా గజ్వేల్ లో కోటమైసమ్మ తల్లి గుడి ఉంది నీకు దమ్ముంటే అక్కడికి వచ్చి ప్రమాణం చేయ్ నీకు డబ్బులు ముట్టలేదని.నీకు డబ్బులు ముట్టాయి అని మేముకూడా ప్రమాణం చేస్తామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న నిన్ను.ప్రజలు శిక్షిస్తారని వచ్చే రోజులలో ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ కి అడ్రస్ లేకుండా చేస్తామని ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.

## హంగ్ అసెంబ్లీలో విచిత్రపొత్తులు


# స్థానిక అవసరాలు ప్రధానం

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత విచిత్రమైన , ఆసక్తికరమైన సమీకరణాలకు తెరలేపాయి. సిద్ధాంతపరంగా బద్ధశత్రువులుగా కనిపించే పార్టీలు క్షేత్రస్థాయిలో అధికారం కోసం చేతులు కలపడం 'అవకాశవాద రాజకీయం'గా కనిపిస్తున్నా, దీని వెనుక లోతైన వ్యూహాలు దాగి ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల కంటే స్థానిక గెలుపు గుర్రాలే కీలకం కావడంతో చాలా చోట్ల అనూహ్య పొత్తులు కనిపించాయి. బీజేపీ–కాంగ్రెస్, బీఆర్ఎస్–బీజేపీ వంటి అసంభవమైన కలయికలు కొన్ని మున్సిపాలిటీల్లో అధికార పీఠాలను కైవసం చేసుకున్నాయి. నిజామాబాద్ వంటి చోట్ల కాంగ్రెస్–మజ్లిస్ జతకట్టడం గమనార్హం. రాష్ట్ర స్థాయిలో నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నా, స్థానిక కౌన్సిలర్లు మాత్రం తమ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీల మధ్య ఉన్న గీతలను చెరిపివేశారు.బీఆర్ఎస్ నేత హరీష్ రావు వంటి వారు ఇతర పార్టీల అనైతిక పొత్తులపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ, స్థానిక సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల్లో నాయకత్వం వ్యక్తిగత ప్రాబల్యంపై ఆధారపడి ఉంటుంది. అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల నాటికి ఈ సమీకరణాలు మారిపోయి, మళ్ళీ ఆయా పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు రాజకీయాలు నడుస్తాయి. అయితే ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీల మధ్య ఉన్న రాజకీయ అంటరానితనం పోయిందని స్పష్టం చేశాయి.ఈ ఎన్నికల తర్వాత అత్యంత ఆసక్తికరమైన చర్చ బీజేపీ – బీఆర్ఎస్ పొత్తు గురించి మొదలైంది. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ రెండు పార్టీలు కలవడం ద్వారా ఓటు బ్యాంక్ ఏకీకరణ జరుగుతుందని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ఓట్ షేర్ కలిపితే అది అధికార పార్టీ కంటే ఎక్కువగా ఉండటమే ఈ చర్చకు ప్రధాన కారణం.



కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి ఈ రహస్య లేదా బహిరంగ పొత్తు మున్సిపల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో, బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టును కలిపితే బలమైన శక్తిగా ఎదగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఒంటరిగా ఎదుర్కోవడం కంటే, ఉమ్మడి శత్రువును ఓడించడానికి రెండు పార్టీలు చేతులు కలపడం వ్యూహాత్మకంగా లాభిస్తుంది. అయితే, ఈ పొత్తు వల్ల ఇరు పార్టీల సిద్ధాంతాలకు తూట్లు పొడిచినట్లవుతుందనే భయం కూడా నాయకత్వాల్లో ఉంది. మైనారిటీ ఓట్లు కోల్పోతామనే భయం బీఆర్ఎస్‌కు ఉంటే, హిందుత్వ ఓటు బ్యాంకులో చీలిక వస్తుందేమోనన్న ఆందోళన బీజేపీలో ఉంది.రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు పొత్తుల గురించి ఆలోచన చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే, తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టతరమని ఈ మున్సిపల్ ఫలితాలు నిరూపించాయి. రాష్ట్ర స్థాయి రాజకీయం ఎప్పుడూ అధికారం చుట్టూనే తిరుగుతుంది కాబట్టి, భవిష్యత్తులో బీజేపీ–బీఆర్ఎస్ కలిసి పనిచేయడం అనేది అసాధ్యమేమీ కాదు. అయితే అది బహిరంగ పొత్తుగా ఉంటుందా లేదా లోపాయికారి ఒప్పందంగా ఉంటుందా అనేది కాలమే నిర్ణయించాలి.

# 39వేల డ్రోన్ల రిజిస్ట్రేషన్లు...



**హైదరాబాద్ :** భారతదేశంలో డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా రిజిస్టర్ అయిన డ్రోన్ల సంఖ్య 38,500 మార్కును దాటింది. అదే సమయంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ధృవీకరణ పొందిన రిమోట్ పైలట్ల సంఖ్య 39,890కి చేరినట్లు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు స్పష్టం చేశాయి.దేశంలో డ్రోన్ల వినియోగం పెరగడానికి తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షణా సంస్థలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థ అభివృద్ధి చెందడమే కారణమని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డ్రోన్ల ఆపరేటింగ్, నిర్వహణ కోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు 240కి పైగా శిక్షణా సంస్థలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో ఈ రంగం కేవలం పైలట్ ప్రాజెక్టుల నుంచి ప్రధాన స్రవంతిలోకి మారింది.వ్యవసాయం, భూమి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తుల అంచనా, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో ఇప్పుడు డ్రోన్లు అంతర్భాగంగా మారాయి. ముఖ్యంగా, 'స్వామిత్వ' పథకం కింద దేశంలోని 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేశారు. దీని ద్వారా 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను సిద్ధం చేశారు.మహిళా సాధికారతకు కూడా డ్రోన్ టెక్నాలజీ ఊతమిస్తోంది. 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం కింద 500కు పైగా డ్రోన్లతో సహా, మొత్తం 1,094 డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) పంపిణీ చేశారు. భవిష్యత్తులో దేశీయ తయారీ, పైలట్లకు నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ మద్దతుతో మానవ రహిత వైమానిక వ్యవస్థల రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించడానికి సిద్ధంగా ఉందని అధికారిక ప్రకటన వివరించింది

## వృద్ధులకు భోజనం పెడుతున్న ప్రవీణ్ దంపతులు

**దానాలు ఎన్ని ఉన్నా అన్నదానానికి మించిన దానం లేదు**

**సత్తెనపల్లి :** దానాలు ఎన్ని ఉన్నా అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని అన్నం పెట్టడం అంటే ప్రాణం నిలబెట్టడమేనని,వృద్ధుల ఆకలి తీర్చే ప్రయత్నంలో ప్రతివారు భాగస్వాములు కావాలని జన చైతన్య సమితి ప్రతినిధి కొరబండి ప్రవీణ్ అన్నారు. బాపట్లలోని రోమన్ క్యాథలిక్ మిషన్ దేవాలయ విచారణ గురువులు ఫాదర్ పెట్ల మరియదాసు జన్మదినం సందర్భంగా పెద్దకూరపాడు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరియదాసు కుటుంబీకుల సహకారంతో మంగళవారం సత్తెనపల్లిలోని ఆదరణ అనాథ వృద్ధుల శరణాలయంలో అన్నదానాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వృద్ధుల అనుభవాలను కుటుంబ సభ్యులు తెలుసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏదో ఒక రోజు ప్రతి ఒక్కరు వృద్ధాప్య దశకు చేరుకుంటారని అన్నారు.ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. ముందుగా ఫాదర్ మరియదాసు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

**తిరుపతి :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు.ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు.సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది.హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పరస్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు.

## ఔట్ డోర్ మీడియాపై ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం

**తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఔట్ డోర్ మీడియా హోర్డింగ్లకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఔట్ డోర్ మీడియా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల వైఖరిని కనబరచడం, మరియు జీవో నంబర్ 68ని పునరాలోచించడాని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం స్వాగతించింది ఔట్ డోర్ ప్రకటనల పరిశ్రమపై ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఆధారపడిన వేలాది కుటుంబాలకు తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా ఉన్న జీవో నంబర్ 68ని పునరాలోచించడానికి మరియు సమీక్షించడానికి గౌరవ ముఖ్యమంత్రి సంకల్పాన్ని అసోసియేషన్ స్వాగతిస్తోంది. ఈ ప్రభుత్వ ఉత్తర్వును తిరిగి పరిశీలించాలనే నిర్ణయం సమతుల్య అభివృద్ధి, న్యాయమైన నియంత్రణ మరియు అనుబంధ రంగాలలో ఉపాధి రక్షణకు ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం పేర్కొంది.ఔట్ డోర్ మీడియా కేవలం ప్రకటనల వేదిక కాదు ఇది పట్టణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సహకారి, చిన్న మరియు మధ్యతరహా వ్యవస్థాపకులు, ప్రింటింగ్ యూనిట్లు, ఫ్యాబ్రికేషన్ కార్మికులు, రోజువారీ వేతన కార్మికులు మరియు అనేక సేవా రంగాలకు మద్దతు ఇస్తుంది. ఉ.నా. 68 యొక్క నిర్మాణాత్మక పునఃపరిశీలన స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, సమ్మతిని ప్రోత్సహించడానికి మరియు జీవనోపాధికి అంతరాయం కలిగించకుండా క్రమబద్ధమైన నియంత్రణను నిర్ధారించడంలో సహాయపడుతుందని పేర్కొంది..తెలంగాణ ప్రభుత్వానికి ఔట్ డోర్ మీడియా ఎల్లప్పుడూ బాధ్యతాయుతమైన మరియు చేరువయ్యే భాగస్వామిగా నిలుస్తుంది. సంక్షేమ పథకాలు, ప్రజారోగ్య ప్రచారాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు అత్యవసర ప్రకటనల గురించి అవగాహన కల్పించడం నుండి, రాష్ట్రవ్యాప్తంగా మా హోర్డింగ్ల ప్రకటనల ప్రచారాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సందేశాలను సమర్థవంతంగా వ్యాప్తి చేయడంలో మా పరిశ్రమ నిరంతరం మద్దతును అందించింది.అదే సమయంలో, పెండింగ్లో ఉన్న ప్రకటన పన్నులు మరియు బకాయిల వసూలు కోసం ఒక నిర్మాణాత్మక యంత్రాంగాన్ని సులభతరం చేయాలని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం ప్రభుత్వ అధికారులను అభ్యర్థిస్తోంది. పారదర్శకమైన చట్టన్ని ఏర్పాటు చేస్తే, చట్టబద్ధమైన బకాయిలను క్లియర్ చేయడంలో మా సభ్యులు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మరియు చట్టబద్ధమైన కార్యకలాపాలను అనుమతించడం వల్ల ఉపాధిని రక్షించడమే కాకుండా రాష్ట్ర ఖజానాకు ఆదాయ ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో, చట్టబద్ధమైన పాలన మరియు పట్టణ క్రమశిక్షణను నిర్ధారిస్తూనే పరిశ్రమ–స్నేహపూర్వక విధానాలను తెలంగాణ ప్రోత్సహిస్తూనే ఉంటుందని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము. భాగస్వామ్యం మరియు అభివృద్ధి యొక్క నిజమైన స్ఫూర్తితో సవరించిన మార్గదర్శకాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వంతో పూర్తి సహకారాన్ని అసోసియేషన్ హామీ ఇస్తున్నట్లు తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం పేర్కొంది.చర్చలు మరియు పరస్పర అవగాహన ద్వారా, ఔట్ డోర్ మీడియా కోసం స్థిరమైన మరియు వృద్ధి–ఆధారిత విధాన చట్రాన్ని త్వరలో సాధించవచ్చని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది .

## హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలి

**అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు, అవసరమైన చోట పిపిపి విధానంలో స్కైవాక్ లు నిర్మించాలని అన్నారు. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై, సిఎస్, సిఎంవో సెక్రటరీ, హెచ్ఎండిఎ కమిషనర్ తో సిఎం సమీక్షించారు. జిహెచ్ఎంసి విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని అన్నారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని, నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హైదరాబాద్ లో త్వరలో ప్రతి జోన్ లో పర్యటిస్తానని తెలియజేశారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులను సస్పెండ్ చేస్తామని, కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్ లో ఉండాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ."హస్తం" హవ దాదాపు 90% మున్సిపాలిటిలపై ఎగిరిన మూడు రంగుల జెండా.రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన.మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవ కొనసాగింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివవసేన రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.